# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 | సంచిక : 171 | పేజీలు : 8 | వెల : రూ.2/- శుక్రవారం 17 జులై 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

**ఆరోగ్యం, ఆపరేషన్‌పై గవర్నర్ ఆరా**

**త్వరగా కోలుకుని మళ్లీ విధుల్లోకి రావాలని ఆకాంక్ష**




## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**- బిజినెస్ జాబితాను విడుదల చేసిన సెక్రటరీ జనరల్**



**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 16:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల

మిగతా2లో...



## టిటిడి సహకారంతో తిరుపతి జూపార్క్ అభివృద్ధి

**- స్పీకర్ అయ్యన్నా పాత్రుడు వెల్లడి**

**తిరుపతి,మన జనప్రగతి జూలై 16:** టీటీడీ సహకారంతో తిరుపతిలోని జూ పార్క్‌ను అభివృద్ధి చేయవచ్చని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. జూపార్క్ అభివృద్ధికి

మిగతా2లో...

## దేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత

● అమరావతిలో రథయాత్ర నిర్వహించడం ముదావహం ● రథయాత్రలో రథాన్ని లాగిన సిఎం చంద్రబాబు

● అమరావతి, పోలవరం పూర్తి చేస్తామని ప్రకటన ● ఆధ్యాత్మిక చింతన జీవితంలో భాగం కావాలని పిలుపు



**అమరావతి,మన జనప్రగతి జూలై 16:** భారతదేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత ఉందన్న సీఎం చంద్రబాబు, ఒడిశాలోని పూరీలో జరిగే రథయాత్రలో అందరూ పాల్గొనడం సాధ్యం కాదన్నారు. ప్రతిఏటా ఇక నుంచి జగన్నాథ రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇస్కాన్ ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. పూరీ రథయాత్రకు ఎంతో విశిష్టత ఉందని, అలాంటి కార్యక్రమాన్ని అమరావతిలోనూ చేపట్టడం ఆనందంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గుంటూరు జిల్లా వెంకటపాలెంలోని టీటీడీ వేంకటేశ్వర స్వామి

మిగతా2లో...



## రాష్ట్ర ప్రయోజనాలపై పార్లమెంట్‌లో గళం విప్పాలి ..

**- వైసీపీ ఎంపీలకు వైఎస్ జగన్ ఆదేశం**

**అమరావతి,మన జనప్రగతి జూలై 16:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో ప్రస్తావనకు తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా తాడేపల్లి నివాసంలో వైసీపీ ఎంపీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా టెట్ పరీక్షల పేరిట

మిగతా2లో...

## ఎపిలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

**- సెప్టెంబర్‌లో మున్సిపల్ ఎన్నికలతో ప్రారంభం**




## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన బిజెపి ప్రజాప్రతినిధుల బృందం



**ఏలూరు,మన జనప్రగతి జూలై 16:** పోలవరం ప్రాజెక్టు పనుల తీరును గురువారం బిజేపీ ప్రతినిధుల బృందం పరిశీలించింది. తొలుత పోలవరం ప్రాజెక్టు సైటుకు చేరుకున్న కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలు శాఖా సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర బిజేపి అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అదోని ఎమ్మెల్యే డా.పి.వి. పార్థసారథి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే యన్.ఈశ్వర రావు, విశాఖపట్నం ఎమ్మెల్యే వి.విష్ణుకుమార్ రాజు, ఇరవై సూత్రాల కార్యక్రమం ( వికసిత్ భారత్-స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్) అమలు

మిగతా2లో...

## ఆక్వా రైతుల సబ్సిడీకి తిలోదకాలు ఇచ్చిన జగన్ ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరం

**ఆక్వా, నాన్ ఆక్వా ప్రాంతంగా విడదీసింది జగన్ ప్రభుత్వమే**

**కూటమి ప్రభుత్వం రాగానే అందరికీ విద్యుత్ సబ్సిడీ పునరుద్ధరించాం**

**- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**అమరావతి,మన జనప్రగతి జూలై 16:** ఆక్వా రైతుల విద్యుత్ సబ్సిడీ విధానాన్ని నిర్వీర్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు ఆక్వా రైతుల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఈ మేరకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఓ నోట్‌ను విడుదల చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆక్వా ప్రాంతాన్ని ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌లుగా విభజించి వేలాది మంది రైతులను విద్యుత్ సబ్సిడీకి దూరం చేశారని మంత్రి పేర్కొన్నారు. జగన్ రెడ్డి తీసుకొచ్చిన ఈ విధానంతోనే ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ విధానాన్ని సరిదిద్దుతూ అర్హులైన ఆక్వా రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించి ప్రతి అర్హులైన రైతన్నలకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం వ్యవసాయ రైతులతో పాటు ఆక్వా రైతులు, చేనేత కార్మికులు, స్వర్ణకారులు, నాయి బ్రాహ్మణులకు కూడా విద్యుత్ సబ్సిడీలు అందిస్తోందని మంత్రి గొట్టిపాటి వివరించారు. వివిధ వర్గాల జీవనోపాధికి అండగా నిలిచేలా విద్యుత్ రాయితీలను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో విద్యుత్ రంగంతో పాటు ఆక్వా రంగం, ఇతర కీలక వ్యవస్థలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు ప్రజలను తప్పుదోవ

మిగతా2లో...



## బలప్రదర్శనగా జగన్ పరామర్శలు

**విశాఖ మత్స్యకారుల పరామర్శలోనూ అదే తంతు**

**జగన్ తీరుపై మండిపడ్డ హోంమత్రి అనిత**

**విజయనగరం,మన జనప్రగతి జూలై 16:** బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రతిసారి జగన్ రెడ్డి బలప్రదర్శన చేస్తున్నారని ఆంధప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు. విశాఖపట్నం మత్స్యకారుల విషయాన్ని జగన్ అండ్ కో రాజకీయం చేయడానికి ప్రయత్నించి విఫలమైందని అనిత విమర్శించారు. వైసీపీ హయాంలో ఒక్క మత్స్యకారుడిని కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస ఘటనలో తప్పు ఎవరూ చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనను కూడా తాము సీరియస్‌గా తీసుకున్నామని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నీచపు రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు. గురువారం విజయనగరంలో హోం మంత్రి అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మిగతా2లో...

## గొల్లప్రోలు, మూలపేట ఘటనలపై పవన్ సీరియస్

**సమగ్ర దర్యాప్తు జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోండి**

**కాకినాడ జిల్లా పోలీసులకు డిప్యూటి సిఎం పవన్ ఆదేశం**



**అమరావతి,మన జనప్రగతి జూలై 16:** కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు, యు. కొత్తపల్లి మండలం మూలపేట ప్రాంతాల్లో జరిగిన ఘటనలపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్యం మత్తులో, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు

మిగతా2లో...

# దేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత

(మొదటి పేజీ తరువాయి)

ఆలయం నుంచి జగన్నాథ రథయాత్రకు శ్రీకారం చుట్టారు. రథాన్ని లాగే ముందు ఒడిశాలోని పూరీలో జగన్నాథ స్వామికి నిర్వహించే ప్రత్యేక పూజలను సీఎం చంద్రబాబు నిర్వహించారు. అనంతరం అమరావతి రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్ర పటాన్ని తలపై పెట్టుకుని అమరావతి విశ్వ నగరంగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పూరీలో నిర్వహించే సంప్రదాయ క్రతువులో భాగంగా జగన్నాథ రథం ముందు భాగాన్ని బంగారు చీపురుతో ఊడ్చి శుభ్రం చేశారు. ఆపై జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రమ్మలు ఆశీనులైన రథాన్ని తాడుతో లాగారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, స్థానిక శాసనసభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు రథాన్ని లాగారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిలో మొదటిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక సేవతో పాటు ప్రజా సేవలో ఇస్కాన్, అక్షయపాత్ర ఫౌండేషన్‌లు చక్కగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 25 వేలకు పైగా పాఠశాలలు, అంగన్‌వాడీల్లో ఆహారం



అందిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున 500 కోట్ల మందికి ఆహారం అందించడం అరుదైన విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా ప్రతిరోజూ 1.80 లక్షల మంది విద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ఆహారం అందిస్తోందని చెప్పారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని, సామాజిక మాధ్యమాల ప్రతికూల ప్రభావం సమాజంపై పడుతోందని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. దీని కారణంగా కొన్ని కుటుంబాల్లో ఆత్మహత్యలు, చిన్నారులపై అఘాయిత్యాలు వంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. మన జీవితాల్లో ఒత్తిడి దూరం కావాలంటే ఆధ్యాత్మికత ఒక్కటే మార్గమని ఆయన పేర్కొన్నారు. మైక్రో ఫ్యామిలీలు కాకుండా ఉమ్మడి కుటుంబాలు ఉండాలని, అదే భారతీయ సంప్రదాయమని చెప్పారు. సమస్యలను, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనేలా ఆధ్యాత్మిక మార్గంలో మనల్ని మనం మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీలో 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించామని సీఎం చంద్రబాబు తెలిపారు. సమాజం మొత్తాన్ని ప్రశాంతంగా ఉంచే క్షేత్రాలే దేవాలయాలని, వాటి ఆధ్యాత్మిక శోభకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. నాణ్యమైన జీవనం లేకపోతే ఎంత సంపద ఉన్నా నిరర్థకమని గుర్తించాలని సూచించారు. భారతీయ సంస్కృతిని కాపాడేందుకు ఇస్కాన్ వంటి సంస్థలతో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేసి ఏపీ ప్రజలకు మేలు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్నాథ స్వామి రథయాత్ర తలపెట్టగానే అమరావతిలో వర్షం కురిసి చల్లని వాతావరణం ఏర్పడిందని అన్నారు. ఆ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# గొల్లప్రోలు, మూలపేట ఘటనలపై పవన్ సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలను ఛిన్నాభిన్నం చేయడమే కాకుండా, సంబంధిత వ్యక్తుల భవిష్యత్తును కూడా అంధకారంలోకి నెడతాయని పేర్కొన్నారు. గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలం మూలపేట ప్రాంతాల్లో చోటుచేసుకున్న సంఘటనలే ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. ఈ రెండు ఘటనలపై కాకినాడ జిల్లా పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సున్నితమైన ప్రాంతాలు గుర్తించి అవగాహన సదస్సులు నిర్వహించాలని పవన్ కల్యాణ్ సూచించారు.కాగా, కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మూలపేటలో ఓ వ్యక్తితో కొంతమంది యువకులకు గొడవ జరిగింది.

ఈ ఘటనలో పెదపూడి మండలం రామేశ్వరానికి చెందిన రాకేశ్ (25) అనే యువకుడు మృతిచెందాడు. తన అమ్మమ్మ వేమగిరి రమణమ్మ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బుధవారం మూలపేటకు రాకేశ్ వచ్చాడు. ఈ సందర్భంగా రాకేశ్ చెల్లి గ్రామంలోని ఓ దుకాణం వద్దకు వెళ్లగా, స్థానికంగా ఉన్న ఐదుగురు యువకులు ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధించారు. ఈ క్రమంలో తన అన్న రాకేశ్.. ఐదుగురు యువకులను మందలించాడు. వీరిలో వంశీ అనే యువకుడు కోపంతో రాకేశ్‌ను చాకుతో పొడవడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. గొల్లప్రోలు నగర పంచాయతీ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ సంధ్య భర్త లింగం అర్జునుడు, తన స్నేహితులతో కలిసి దారపల్లి వాటర్ ఫాల్స్‌కు వెళ్లాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన స్థానికుడు బచ్చల మారుతి పవన్ కల్యాణ్ అనే వ్యక్తితో అర్జునుడికి ఓ విషయంలో గొడవ జరిగింది.

ఈక్రమంలో మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే అర్జునుడి కడుపులో బచ్చల మారుతి పవన్ కల్యాణ్ బలంగా పొడిచాడు. కత్తిపోట్లకు గురైన అర్జునుడిని పిఠాపురంలోని కార్తికేయ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అర్జునుడు ఆస్పత్రిలోనే మృతిచెందాడు. ఈ రెండు ఘటనలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పోలీసులు సమగ్ర దర్యాప్తు జరపాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

# భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం

**• పీపీపీ ప్రాజెక్టులతోనే వేగంగా అభివృద్ధి • ప్రభుత్వ శాఖకూ ఓ ఫైనాన్షియల్ ప్లాన్ • నిరర్థకంగా ఉన్న ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం • మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై కేంద్రం ప్రశంసలు • పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0 మార్గదర్శకాలు త్వరలో విడుదల • పీపీపీ ప్రాజెక్టులు, పీపీపీ విధానంపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**అమరావతి,మన జనప్రగతి జూలై 16:** భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో కూడిన ప్రాజెక్టులే కీలకంగా మారనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణలు, ప్రస్తుతం మౌలిక సదుపాయాల విప్లవం దేశంలో నడుస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతోనే వివిధ రంగాల్లో ప్రాజెక్టులు చేపట్టి వేగంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పీపీపీ కింద చేపట్టిన ప్రాజెక్టులు, ప్రభుత్వం చేస్తున్న వ్యయం తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం పోర్టులు, షిప్ యార్డులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టినట్టు ఆర్థిక శాఖ



ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పరిశ్రమలు, మౌలికసదుపాయాలు, పురపాలక, టూరిజం, వైద్య కళాశాలలు, రహదారులు, సౌర విద్యుత్ లాంటి రంగాల్లో రూ.1,23,229 కోట్ల విలువైన ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం అన్ని పీపీపీ ప్రాజెక్టులనూ సస్టెయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని... ప్రతీ ప్రాజెక్టు వద్దా ఆర్థిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్రం ఇచ్చే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లాంటి వాటిని కూడా సమర్థంగా వినియోగించుకోవాలని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమర్థంగా నడిపేందుకు అవసరమైన మెకానిజమ్ సిద్ధం చేయాలని సూచించారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టుల్లో స్థానిక మత్స్యకారులను కూడా భాగస్వాములను చేసి వారికి ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల వద్ద పబ్లిక్ టచ్ పాయింట్ల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆర్థిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పించాలన్నారు. విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు రూ.178 కోట్ల వీజీఎఫ్‌ను కేంద్రం ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మెడికల్ కాలేజీలకు రూ.1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని.. ఈ ప్రాజెక్టులు చేపట్టిన విధానంపై కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని అధికారులు తెలిపారు. వచ్చే కేబినెట్‌కు నూతన విధానంఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం-వీజీఎఫ్ పాలసీ 1.0 ను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వేర్వేరు విధానాలను కూడా అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల మేరకు ప్రతీ ఏటా పీపీపీ కింద రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కింద వీటిని చేపట్టాల్సి రావొచ్చని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం స్వర్ణాంధ్ర విజన్ మైక్రో, మ్యాక్రో లక్ష్యాలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పుడు లోటుపాట్లను సరిదిద్దుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

## బలప్రదర్శనగా జగన్ పరామర్శలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. బోటు గల్లంతైన వెంటనే ప్రభుత్వం స్పందించి నేవీ అధికారులకు సమాచారం అందజేసిందని తెలిపారు. వెంటనే 72 గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. జగన్ హయాంలో పోలీసులను వాడుకున్నారే తప్పా వారి సంక్షేమాన్ని ఎందుకు పట్టించుకోలేదని అనిత ప్రశ్నించారు. ఎన్డీఏ ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పెండింగ్‌లోని పరిహారం చెల్లిస్తామని మాటిచ్చారు. జిందాల్ పరిశ్రమకు సంబంధించి రైతులకు కూడా పరిహార చెక్కులను వెంటనే చెల్లిస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు



# పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 16:** కుడి భుజానికి శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన గవర్నర్.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శ అనంతరం గవర్నర్, పవన్ కల్యాణ్ నివాసంలోని లైబ్రరీని కూడా సందర్శించారు. అక్కడ రచయితలు, పరిశోధకులు, విశ్లేషకులు, ప్రజా విధాన రూపకర్తలు రచించిన పలు విలువైన పుస్తకాలను పరిశీలించారు. పుస్తకాలలోని అంశాలు, సమకాలీన సామాజిక, పరిపాలనా, ప్రజా విధానాలపై పవన్ కల్యాణ్‌తో గవర్నర్ ఆసక్తికరంగా చర్చించారు. ఈ సందర్భంగా పవన్ అభ్యర్థన మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఒక పుస్తకంపై తన ఆటోగ్రాఫ్ కూడా చేశారు. ఈ ఆత్మీయ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. తన ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ చూపిన ఆప్యాయత, శుభాకాంక్షలు తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు పలు సమకాలీన అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.

## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కేంద్ర ప్రభుత్వం 5 కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచేందుకు చట్ట సవరణ చేయనుంది. గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టంలో కీలక సవరణలు చేపట్టనుంది. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లుపై ఈ సమావేశాల్లో చర్చించి.. ఆమోదం తెలపనుంది. ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉన్న 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు'పై తుది నిర్ణయం తీసుకోనుంది. జనన, మరణాల ఆలస్యం రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయనుంది. జాతీయ గౌరవానికి భంగం కలిగించడాన్ని నిరోధించే చట్టానికి మరికొన్ని సవరణలు చేయనుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆలస్యపు చెల్లింపుల పరిష్కారం కోసం సరికొత్త బిల్లులను ఈ సమావేశాల్లో తీసుకురానుంది. ꠰రాష్ట్రాలు సొంతంగా ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్ట సవరణ చేయనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు నిధుల వ్యయంపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించనుంది. ఆగస్టు 13వ తేదీతో ఈ వర్షాకాల సమావేశాలు ముగుస్తాయి.

## టీటీడి సహకారంతో తిరుపతి జూపార్క్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

టీటీడీ సహకారం కోరుతామని పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ వన్యప్రాణి - పర్యావరణ పరిరక్షణ అసెంబ్లీ కమిటీ గురువారం తిరుపతిలోని ఎస్వీ జూపార్కును సందర్శించింది. జూపార్క్‌లో ఓ మొక్కను ఆ కమిటీ అధ్యక్షుడు, స్పీకర్ అయన్నపాత్రుడు నాటారు. అనంతరం సమీక్ష సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతిలోని జూపార్క్‌లో సరైన సౌకర్యాలు లేకపోవడంతోనే సందర్శకులు రావడం లేదని తెలిపారు. ఆసియాలోనే తిరుపతి జూపార్క్ అతిపెద్ద విస్తీర్ణం కలిగిన ప్రాంతమని వెల్లడించారు. జూపార్క్ అభివృద్ధిపై ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. తిరుమల శ్రీవారి ఆశీస్సులతో తమ అబ్బాయి రాజ్యసభ ఎంపీ అయ్యారని అయన్నపాత్రుడు పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాలపై పార్లమెంట్‌లో గళం విప్పాలి ..

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులకు గురవుతున్న ఉపాధ్యాయుల సమస్యలను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లి రద్దు చేయాలని కోరాలని సూచించారు. అమరావతి పేరిట కూటమి నాయకులు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. పూలింగ్‌కు భూములు ఇవ్వని రైతులపై దారుణాలకు దిగుతున్నారని వివరించారు. సోషల్ మీడియా పేరుతో చంద్రబాబు తీవ్ర అరాచకాలకు పాల్పడుతున్న విషయాన్ని, ఆక్వా రైతుల సమస్యలను సభా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## ఎపిలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

**అమరావతి,మన జనప్రగతి జూలై 16:**ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నాయి. తొలుత మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఎన్నికలకు సంబంధించి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా ఏపీ సర్కార్ భావిస్తోంది. ఈ నెల 27వ తేదీ నుంచి 45 రోజుల పాటు తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రతిపక్ష నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ ఎన్నికల ప్రచారంగా ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు జోనల్ కోఆర్డినేటర్లు, పార్టీ నేతల సమావేశంలో టీడీపీ అగ్రనేతలు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఖాళీగా ఉన్న నియామక పదవులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన బిజెపి ప్రజాప్రతినిధుల బృందం

(మొదటి పేజీ తరువాయి)

చైర్మన్ లంకా దినకర్, ఏపి ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, తెలుగుభాషా అకాడమీ చైర్మన్ రాయపాటి డేవిడ్ విల్సన్ లు కలిసి పోలవరం ప్రాజెక్టు పనులు ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. ముందుగా ప్రాజెక్టు వ్యూపాయింటు నుండి ప్రాజెక్టు పనులు ప్రగతిని ఇంజనీరింగు బృందం వివరించారు. అనంతరం పవర్ హౌసు, అందర్- స్కియరు కాఫరు డ్యామ్ నుండి గ్యాప్-1 గ్యాప్ -11, స్పిల్ వే, తదితర ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో ఇంజనీరింగు అధికారులు ప్రాజెక్టు పనులు పురోగతిపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్లు ద్వారా వివరించారు. పర్యటన ఆద్యంతం పనులు పురోగతికి ఇంజనీరింగు అధికారులను అడిగి తెలుసుకుంటూ, త్వరితగతిన పూర్తిచేసేందుకు అన్ని చర్యలను తీసుకుని నిర్ణీత సమయానికి పూర్తి చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు.ఎక్స్ అఫీషియో జాయింటు కలెక్టరు వి.అభిషేక్, రంపచోడవరం ఐటిడిఏ పీవో యస్.ప్రశాంత్ కుమార్, ఇంజనీరు ఇన్ చీఫ్ కె.నరసింహామూర్తి, పోలవరం ఇరిగేషన్ యస్ఇ ఆర్.రామచంద్రరావు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు బొల్లిన నిర్మల కిషోర్, గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా బిజెపి అధ్యక్షులు సి.హెచ్. విక్రమ్ కిషోర్, మెగా ప్రతినిధులు, ఇంజనీరింగు బృందం, అధికారులు, బిజెపి నాయకులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

### ఆక్వా రైతుల సబ్సిడీకి తిలోదకాలు ఇచ్చిన జగన్ ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరం

(మొదటి పేజీ తరువాయి)

పట్టించేలా అసత్య ప్రచారం చేస్తూ జగన్ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న యాత్రలు, పర్యటనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ స్వలాభం కోసమేనని మంత్రి గొట్టిపాటి అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# కురుబ వర్గానికి రాజకీయ గుర్తింపు కోరుతూ మంత్రి లోకేష్‌కు వినతి



**వాల్మీకిపురం మన జనప్రగతి జూలై 16:**-రాష్ట్రంలో కురుబ (బీసీ-బి) సామాజిక వర్గానికి రాజకీయంగా, నామినేటెడ్ పదవుల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాలని ఏపీ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ వలిగట్ల వెంకటరమణ రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జమ్మలమడుగు పర్యటన సందర్భంగా మంత్రి లోకేష్‌ను కలిసిన వెంకటరమణ, కురుబ సామాజిక వర్గానికి ఇచ్చిన రాజకీయ హామీలను అమలు చేయాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన కురుబ వర్గానికి ఎమ్మెల్సీ లేదా టీటీడీ పాలకమండలిలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంలో కురుబ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం అవసరాన్ని వివరించినట్లు వెంకటరమణ తెలిపారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు






**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జులై 16:**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక దుపాడులో గల అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ లో గురువారం సైబర్ క్రైమ్స్ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి హాజరయ్యారు. జడ్జి మాట్లాడతూ సమాజంలో ఆన్ లైన్ లలో అనేక రకాలుగా సైబర్ నేరాలు జరుగు చున్నాయని తెలిపారు. వాటిని ఎలా ఎదుర్కొని తమను తాము ఎలా రక్షించు కోవాలో వివరించారు. ఐసిఐసిఐ బ్యాంక్ రీజినల్ హెడ్ విశాల్ గారు మనీ సంబంధిత ఆన్లైన్ మోసాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టూడెంట్స్ కు వివరించారు. బ్యాంకులు ఎప్పుడు ఫోన్ చేసి ఏటీఎం కార్డు పిన్ నెంబర్ మరియు ఓటీపీలను అడగవని చెప్పారు. అనుమానాస్పద లింకులని డౌన్లోడ్ చేసుకోవద్దని తెలిపారు. కర్నూలు సైబర్ క్రైమ్ సీఐ ప్రవీణ్ కుమార్ ఆన్లైన్లో జరిగే మోసాల ను గురించి వాటిని ఎలా ఎదుర్కోవాలి అని వివరించారు. ఏదైనా సైబర్ నేరం జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని తెలిపారు. నేరం జరిగిన వెంటనే కంప్లైంట్ చేస్తే మనీ రికవరీ ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. డిజిటల్ అరెస్టు మొదలైన వాటిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టూడెంట్స్ కు వివరించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు సైబర్ క్రైమ్స్ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన స్టూడెంట్స్ కు కర్నూలు లయన్స్ క్లబ్ ఆఫ్ మెల్విన్ జోన్స్ సంస్థ ప్రతినిధి డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ సహకారంతో జడ్జి చేతుల మీదుగా స్టూడెంట్ లకు సర్టిఫికెట్లను అందజేశారు. అశోక మహిళా ఇంజనీరింగ్ కాలేజి హెడ్ అఫ్ డిపార్ట్మెంట్ జావీద్, లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సీఐ ప్రవీణ్ కుమార్, ఐసిఐసిఐ బ్యాంక్ రీజనల్ హెడ్ విశాల్,చీఫ్ మేనేజర్ రవిశంకర్, బ్రాంచ్ మేనేజర్ మహమ్మద్ గౌస్,డిప్యూటీ మేనేజర్ జయరాం, లెక్చరర్లు,కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**• అన్ని శాఖల సమన్వయంతో సంక్షేమ కార్యక్రమాలు**

**సమర్థవంతంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**




**కర్నూలు మన జనప్రగతి జూలై 16:**-ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అడ్వైజరీ బోర్డ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. గరిమా గృహం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, విద్యాసంస్థల్లో ట్రాన్స్‌జెండర్ విద్యార్థులపై ఎలాంటి వివక్ష చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మానసిక ఆరోగ్య సేవలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు అర్హులైన వారికి గృహాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ట్రాన్స్‌జెండర్ ధ్రువీకరణ పత్రాల మంజూరుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ట్రాన్స్‌జెండర్ల స్వయం సహాయక సంఘాల ఏర్పాటును వేగవంతం చేసి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏపీఎండిసిలో ముగ్గురాయి సరఫరాలో అధికారులతో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు




**ఓబులవారిపల్లి మన జన ప్రగతి జులై 16:** ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండిసి సంస్థ లో గతంలో ఓఎన్జిసి మరియు బల్బ్ టెండర్ మిల్లులకు సరఫరా చేసిన ముగ్గురాయి పంపకాలలో అలాగే ఏపిఎండీసీలో ఉద్యోగాలు నియామకాలు విషయంలో ఏపీఎండిసి అధికారులతో గురువారం ఏపీఎండిసి కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. డి వో లు మరియు ఏ కంపెనీకి ఎంతెంత ముగ్గురాయిని సరఫరా చేశారు అలాగే బల్క్ టెండర్లు తక్కువ ధరలకే ఎలా టెండర్ వేశారు తదితర విషయాలను ప్రధాన అధికారి సిపిఓ ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు, టెండర్లు విషయంలో పూర్తిగా హెడ్ ఆఫీస్ నుంచి ఉత్తర్వులు జారీ చేశారని వాటి నిబంధనల ప్రకారం ఎక్కడ టెండర్ల ప్రక్రియ పూర్తి జరిగినట్లు విచారణలో విజిలెన్స్ అధికారులకు విషయం తెలియజేశారు విచారణ పూర్తికాలేదని ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

# భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

**500 కుటుంబాలకు ఇంటి పట్టాలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**

**జిల్లా కలెక్టర్, అధికారులకు లబ్ధిదారుల సన్మానం..ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 16:**-దాదాపు శతాబ్ద కాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న భూ సమస్యకు తెరపడింది. కల్లూరు మండలం చింతల ముని నగర్ కు సంబంధించి సర్వే నంబర్ 448/ఏ3లో 8.10 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన 22-ఏ నిషేధిత జాబితా సమస్య పరిష్కారమవడంతో 500 కుటుంబాలకు ఇంటి పట్టాలకు మార్గం సుగమమైంది. చింతల ముని నగర్ లో 500 కుటుంబాలు తమ పూర్వీకుల కాలం నాటి నుండి వందేళ్ళ నుండి నివసిస్తూ ఉన్నారు. 1982 లో వీరికి పట్టాలు ఉన్నా, ఈ భూమి నిషేధిత జాబితాలో ఉండడంతో కొనడానికి, అమ్మడానికి వీలు లేకుండా పోయింది,ప్రస్తుతం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు ఈ సమస్య పరిష్కరించడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కలెక్టరేట్ కు వచ్చి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులను శాలువాలతో సన్మానించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఒకే సమస్యతో వందలాది కుటుంబాలు ఇబ్బంది పడుతున్నప్పుడు దానిని ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించడం మా బాధ్యత అని అన్నారు. జిల్లాలో ఇలాంటి మరో 20 ప్రధాన భూ సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. పట్టా భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములు, 22-ఏ నిషేధిత జాబితా వంటి అంశాల్లో ఉన్న లోపాలను సరిచేస్తూ భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. రీ-సర్వేలో పాస్ బుక్ లు జారీకి ముందే ఆన్లైన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో భూ రికార్డులను పూర్తిస్థాయిలో సరిచేసి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా చేస్తున్నామని తెలిపారు. చాలా సందర్భాల్లో ప్రజలు దరఖాస్తు చేయకముందే సుమోటోగా రికార్డులను పరిశీలించి తప్పులను సవరించడం జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్డీవో సందీప్ కుమార్, తహసీల్దార్ ఆంజనేయులు, శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జులై 16:**-ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ సహకారంతో నిర్వహిస్తున్న "డిజిటల్లీ స్కిల్డ్ & ఇండస్ట్రీ రెడీ యూత్ మిషన్" కార్యక్రమం సంబంధించిన పోస్టర్ రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట బసవరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.విజయ కుమార్ నాయుడు, సెట్కూరు సీఈఓ డాక్టర్ కె.వేణుగోపాల్ మరియు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యువత డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకొని, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుని, పరిశ్రమలకు సిద్ధమైన ప్రతిభావంతులుగా ఎదగాలని, 17 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని లక్ష మంది యువతకు పూర్తిగా ఉచితంగా డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ అందించడంతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించి, పరిశ్రమల గుర్తింపు పొందిన సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రార్ విజయ కుమార్ నాయుడు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ప్రగతి మరియు సైబర్ సెక్యూరిటీ కోర్సులను నాస్కామ్ టెక్నాలజిస్ వారు ఆన్ లైన్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు మరియు విశ్వవిద్యాలయాల ప్రిన్సిపాళ్లు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రతి కళాశాల ఒక ఫ్యాకల్టీ కోఆర్డినేటర్‌తో పాటు ఇద్దరు స్టూడెంట్ అంబాసిడర్లను వెంటనే నామినేట్ చేసి వివరాలను పంపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో ఆర్టిఫిషల్ ఇంటిలెజెన్స్ కోర్సులకు చాలా డిమాండ్ ఉన్నదని ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న ఈ కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గురువులకు ఆఫ్ లైన్లో స్పెషల్ టెట్ నిర్వహించాలి


**• మంత్రి లోకేష్‌కు ఫ్యాప్టో కడప జిల్లా శాఖ విజ్ఞప్తి**




**వేంపల్లె మన జనప్రగతి జులై 16:**-ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆఫ్లైన్లో స్పెషల్ టెట్ నిర్వహించాలని ఫ్యాప్టో కడప జిల్లా శాఖ చైర్మన్ సంగమేశ్వర్ రెడ్డి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. ఈయన ఆధ్వర్యంలో ఫ్యాప్టో సంఘాల నేతలు బుధవారం రాత్రి ప్రొద్దుటూరులో మంత్రి లోకేష్ ను కలిసి ఈ మేరకు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. విద్యాహక్కు చట్టం మేరకు 25 నుంచి 30 సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉన్నప్పటికీ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు అందరూ ఉపాధ్యాయ ప్రతిభ పాటవ పరీక్ష (టెట్ )ఉత్తీర్ణులు కావాలి.. అని గౌరవ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో తమ నాయకత్వంలో మన విద్యాశాఖ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహిస్తామని మెమో విడుదల చేయడం హర్షనీయమన్నారు. మీ అనుభవానికి మించిన అర్హత లేదు ఉపాధ్యాయులుగా ఒక వైపు బోధన చేస్తూ మరొక వైపు పరీక్షకు సిద్ధం కావాలంటే చాలా ప్రయాసతో కూడుకున్నదని, 50 సంవత్సరాల వయసులో కుటుంబ సమస్యలు పాఠశాల నిర్వహణ, బాధ్యతలు బోధనా బాధ్యతలు మోస్తున్న ఉపాధ్యాయులు ఇప్పుడు కొండలాంటి టెట్ సిలబస్ ను చదువుకొని పరీక్షకు సిద్ధం కావడం ఎంతో కష్టంతో, ఒత్తిడితో కూడినదని సంగమేశ్వర్ రెడ్డి మంత్రితో అన్నారు. ఈ విషయమై మీరు ఉపాధ్యాయుల మీద దయవుంచి విద్యా హక్కు చట్టంలోని 23వ సెక్షన్ సబ్ సెక్షన్ (1) ని సవరించేలా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చట్ట సవరణకు కృషి చేయాలని సంగమేశ్వర్ రెడ్డి వినయపూర్వకంగా మంత్రిని కోరారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముంచుకొస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయుడు బోధించే సబ్జెక్టు వరకే స్పెషల్ టెట్ సిలబస్ ను నిర్ధారించవలసిందిగా 70 శాతం ఉపాధ్యాయులకు కంప్యూటర్ బేస్ టెస్ట్ (సీబీటీ ) పైన అవగాహన లేనందున ఆఫ్ లైన్ విధానంలో పరీక్ష నిర్వహించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల ఇబ్బందులను, వయోభారాన్ని, సాంకేతికపరంగా వారికి అవగాహన తక్కువగా ఉన్న అంశాన్ని, నార్మలైజేషన్ ప్రక్రియ కూడా ఆటంకంగా నిలిచే అవకాశం కూడా ఉన్నందున తమ అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని సముచిత నిర్ణయం తీసుకోవాలని సంగమేశ్వర్ రెడ్డి మంత్రి లోకేష్ కోరారు. అందరి అభీష్టం మేరకు సీటెట్ వలే ఆఫ్ లైన్ విధానంలోనే స్పెషల్ టెట్ నిర్వహించాలని, అందరికి సమానంగా ఉత్తీర్ణత అర్హత మార్కులు 40 శాతం గా ఉండేలా నిర్ణయం తీసుకోవాలని ఆయన మంత్రి నారా లోకేష్ కు ఫ్యాప్టో కడప జిల్లా శాఖ పక్షాన వినమ్రపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ ఏ ఒక్క ఉపాధ్యా యుడు ఈ విషయంలో ఇబ్బందులు పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పిఆర్సి అంశం ఇంకా కొంత సమయం పడుతుందని మంత్రి పేర్కొన్నారు.

# ఎస్.టి. కుటుంబానికి న్యాయం చేయాలనీ కలెక్టర్‌కు వినతి

**45 ఏళ్లుగా నివాసముంటున్న స్థలంలో ఇంటి నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని విజ్ఞప్తి**



**కడప మన జనప్రగతి జూలై 16:**-కడప నగరానికి చెందిన ఎస్.టి.సామాజిక వర్గానికి చెందిన బుక్కే సామ్రాట్ నాయక్ కుటుంబం తమ స్థల వివాదంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. గత 45 ఏళ్లుగా తాము అదే ఇంటిలో నివాసం ఉంటున్నామని, 1990 నుంచి మున్సిపల్ ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు, నీటి పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. 2023లో తమ పేరిట స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వెల్లడించారు. ఇల్లు శిథిలావస్థకు చేరడంతో కొత్త ఇంటి నిర్మాణం కోసం కార్పొరేషన్ నుంచి భవన నిర్మాణ అనుమతి పొందినప్పటికీ, స్థలంపై మరో వ్యక్తి హక్కు పత్రాలు సమర్పించారని చెబుతూ అధికారులు నిర్మాణ పనులను నిలిపివేశారని ఆరోపించారు. ప్రత్యర్థులు సమర్పించిన డి-ఫారం పత్రంలో పలు తప్పులు, అవకతవకలు ఉన్నాయని గుర్తించి జిల్లా ఎస్పీ, జిల్లా రిజిస్ట్రార్, తహసీల్దార్, కమిషనర్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను సమర్పించినప్పటికీ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం లేదని, ఈ వ్యవహారంలో కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర తమతో అనుచితంగా ప్రవర్తించారని, లంచం డిమాండ్ చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అలాగే తమపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని బెదిరించారని కూడా పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, కార్పొరేషన్ అధికారులు మరియు అడిషనల్ కమిషనర్‌పై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు ఇంటి నిర్మాణానికి అవకాశం కల్పించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బుక్కే చంద్రమోహన్ నాయక్, బుక్కే కాంతమ్మ పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
17 - 07 - 2026

# తాగునీటి సమస్యకు తక్షణమే పరిష్కారం

● ఎంపిటిసి పద్మా రాజ్ కుమార్



**వేంపల్లె మన జనప్రగతి జూలై 16:**–స్థానిక గరుగువీధి పరిధిలో తాగునీటి సమస్యపై తక్షణమే పరిష్కరించినట్లు ఎంపిటిసి సభ్యుడు పద్మా రాజ్ కుమార్ అన్నారు. గురువారం ఆ ప్రాంత పరిధిలోని ఆంధ్ర బ్యాంక్ వద్ద తాగునీరు సరఫరా చేసే బోరు కాలీపోయింది. ఈ విషయాన్ని ఎంపిటిసి సభ్యుడు రాజ్ కుమార్, ఇంచార్జీ ఇఓ రమణయ్య దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తాగునీటి బోరును మరమ్మతు చేపట్టి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఆ ప్రాంత ప్రజలు ఎంపిటిసి చొరవ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వివి రత్నం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్ అవార్డుకు శ్రీ నలంద విద్యార్థి ఎంపిక



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 16:**– రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే షైనింగ్ స్టార్ అవార్డుకు సిద్ధవటం శ్రీ నలంద పాఠశాలకు చెందిన విద్యార్థి కోటపాటి గోపి సునంద ఎంపికైనట్లు పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్. వెంకటేశు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో గోపి సునంద 565 మార్కులు సాధించి ఈ అవార్డుకు అర్హత సాధించారని ఆయన పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, ప్రతి ఏడాది తమ పాఠశాల విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి విద్యార్థి పట్టుదలతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో అభినందనీయమని చెప్పారు. అవార్డుకు ఎంపికైన కోటపాటి గోపి సునందను పాఠశాల కరస్పాండెంట్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆరు నెలల్లో 53 మందిపై ఎక్సైజ్ కేసులు



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 16:**–సిద్ధవటం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సిద్ధవటం, అట్లూరు, ఒంటిమిట్ట మండలాల్లో ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ఆరు నెలల వ్యవధిలో 53 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. గురువారం సిద్ధవటం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 41 మంది, అక్రమంగా మద్యం విక్రయించిన 12 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో 68 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అక్రమ మద్యం విక్రయాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని సీఐ రాజశేఖర్ హెచ్చరించారు. ఎక్సైజ్ సీఐ నారాయణ పాల్గొన్నారు.

# ఈ నెల 18న ఇస్కాన్ ఆధ్వర్యంలో పూరీ జగన్నాథ్ రథయాత్ర



**కాకినాడ మన జనప్రగతి జూలై 16:**–ఈ నెల 18 న ఇస్కాన్ ఆధ్వర్యంలో పూరీ జగన్నాథ్ రథ యాత్ర నిర్వహిస్తున్నామని కాకినాడ ఇస్కాన్ అధ్యక్షుడు అనంత శేష దాస్ చెప్పారు. గురువారం సాయంత్రం కాకినాడ సూర్య కళా మందిరం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మధ్యాహ్నం 3 గంటలకు భానుగుడి అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద నుంచి రథ యాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మెయిన్ రోడ్డు , గోల్డ్ మార్కెట్, దేవాలయం వీధి మీదుగా బాలాజీ చెరువు నుంచి సూర్య కళా మందిరం కు 6.30 నిమిషాలు కు చేరుకుంటుందని వివరించారు. ఈ సందర్భంగా జగన్నాధ వైభవం పై ప్రవచనం, సంకీర్తన, హారతి కార్యక్రమం జరుగుతుందని అన్నారు రాత్రి 8.30 నుంచి 9 గంటలు వరకు ప్రసాద వితరణ సేవ నిర్వహిస్తామని తెలిపారు. జగన్నాధ ప్రసాదం ఎంగిలి అయినా తినవచ్చని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా 600 రథయాత్రలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమం లో భక్తులు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని విజ్ఞప్తి చేసారు.

# హెల్మెట్ లేనివారిపై ప్రత్యేక నిఘా..!

● నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు చలానాలు

● దుగ్గన్నగారిపల్లి క్రాస్‌లో పోలీసుల ప్రత్యేక వాహన తనిఖీలు

● ప్రమాదాల నివారణే లక్ష్యమని ఎస్ఐ పి.ప్రవీణ్ కుమార్ స్పష్టం



**వేముల మన జనప్రగతి జూలై 16:**–వేముల మండల పరిధిలోని దుగ్గన్నగారిపల్లి క్రాస్ రోడ్డులో గురువారం సాయంత్రం వేముల పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.మండల ఎస్ఐ పి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను ఆపి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్,కాకి యూనిఫామ్,కాలుష్య నియంత్రణ ధ్రువపత్రం తదితర పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు మోటారు వాహనాల చట్టం ప్రకారం చలానాలు విధించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు, ఇతర నిబంధనలు పాటించని వారిపై ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.అనంతరం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని,మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ ప్రత్యేక వాహన తనిఖీల్లో వేముల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మన సంస్కృతి గురించి చిన్నతనం నుండి అవపాసన పట్టించడమే మా ధ్యేయం: నారాయణం మురళి



**కాకినాడ మన జనప్రగతి జూలై 16:**–చిన్నతనం నుండి మన సంప్రదాయాలు కట్టుబాట్లు వాడు చేసే ప్రధాన ఉద్దేశంతోనే చిన్నపిల్ల లతో పూరి జగన్నాథ యాత్ర రూపంలో కార్యక్రమం చేపట్టడం జరిగింది అని ప్రముఖ వ్యాపారవేత్త పరాయణం మురళి అన్నారు. కాకినాడ గోకులం ఎదురుగా నూతనంగా ఇస్కాన్ సంస్థ ద్వారా ప్రారంభించిన బెసిల్ వుడ్ స్కూల్ ప్రారంభించడం జరిగిందని వారితో జగన్నాథ రథయాత్ర చేశామని ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు తల్లిదండ్రులు ఆనంద చాలా ఆనందం వ్యక్తం చేశారు అని చెప్పారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జీవన్, కే రామచంద్రరావు, సిసిల్ తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి అమ్మకాలలో దళారి వ్యవస్థను రద్దు చేయాలి



**చిట్వేలి మన జనప్రగతి జూలై 16:**–బొప్పాయి అధికంగా పండించే రైల్వే కోడూరు నియోజకవర్గంలో బొప్పాయి అమ్మకాలలో దళారీ వ్యవస్థను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హేమలత కోరారు. చిట్వేలి మండలం చెర్లోపల్లి లో బొప్పాయి, మామిడి పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కష్టనష్టాలకు ఓర్చి బొప్పాయి పంటను పండిస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలతో దళారీలు రైతులను బోల్తా కొట్టించి వారి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఢిల్లీ, ముంబాయి, ఇతర ప్రాంతాల నుండి వచ్చే బొప్పాయి వ్యాపారులను నేరుగా రైతుల వద్దకు వెళ్లనీయకుండా కోడూరు లోనే వారికి సకల సదుపాయాలు దళారీలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నేరుగా దళారీలే తమకు నచ్చిన రేటుకు బొప్పాయిని కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. నకిలీ విత్తనాలతో సగం బొప్పాయి చెట్లు కాయకపోవడంతో దిగుబడి రాకపోవడంతో రైతులు సాగు కోసం పెట్టిన ఖర్చుల కోసం నానా అగచాట్లు పడుతున్నారని తెలిపారు. వారం క్రితం కిలో 25 రూపాయలు అమ్మిన బొప్పాయి ప్రస్తుతం దళారీలు రూ.18 కి తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ జోక్యం చేసుకొని బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సభ్యులు పందికాళ్ళ మణి పాల్గొన్నారు.

# ఈశ్వరమ్మ యాదవ్‌కు అఖిల భారత యాదవ మహాసభ నాయకుల సంఘీభావం



**హైదరాబాద్ మన జనప్రగతి జూలై 16:**– యాదాద్రి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్, యాదవ మహా సభ సీనియర్ నాయకురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ కి జాతీయ అఖిల భారత యాదవ మహాసభ నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈరోజు హైదరాబాద్ ఎల్. బి నగర్ లోని ఆమె గృహాన్ని సందర్శించిన నాయకులు ఆమెను దురుద్దేశ్యం తో నానా దుర్భాషలాడినటువంటి జక్కిడి శివ చరణ్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించడమైనది. ఒక ఉన్నతమైనటువంటి భావజాలం తోటి సమాజసేవలో పునీతమైనటువంటి మాజీ మున్సిపల్ కౌన్సిలర్, బీసీ యాదవ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్ ని అకారణంగా ఈర్ష్య, ద్వేష భావంతో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి వ్యాఖ్యలను, చర్యలను ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. ఆమెకు తక్షణమే క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ ఆయనను సస్పెండ్ చేయాలని అన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో అఖిల భారత యాదవ మహా సభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. సోంప్రకాష్ యాదవ్, జాతీయ కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ అఖిల భారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి దొడ్డక ఆంజనేయ మూర్తి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాలు అధ్యక్షులు బొట్లా రామారావు యాదవ్ , విశ్వధర్మ పీఠం సెక్రటరీ ఎస్. విశ్వ ప్రకాష్ యాదవ్, హైదరాబాద్ కు చెందిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జగ్గు యాదవ్, సంపత్ యాదవ్, పోచబోయిన కృష్ణ యాదవ్, ఓం ప్రకాష్ యాదవ్, మరియు పెద్ద ఎత్తున యాదవ యువకులు పాల్గొన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ బీసీ సలహాదారు వి. హనుమంతరావు ఈశ్వరమ్మ యాదవ్ కు సంఘీభావం తెలుపుటకు ప్రత్యేకంగా ఎల్బీనగర్ లోని ఈశ్వరమ్మ నివాస గృహానికి విచ్చేసి బి.సి. వర్గాలపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు .

# అడుగంటిన పోరుమామిళ్ల పెద్ద చెరువు

● దిక్కుతోచని స్థితిలో ఆయకట్టు రైతులు

● వైఎస్ఆర్సీపి రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శి



**పోరుమామిళ్ల మన జనప్రగతి జులై 16:**జిల్లాలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోరుమామిళ్ల పెద్ద చెరువు పూర్తిగా అడుగంటిపోయి వేలాది మంది రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులతో పాటు చేపల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా చెరువులోని నీరంతా వృథాగా పోవడంతో సుమారు 6 వేల ఎకరాల ఆయకట్టు ప్రమాదంలో పడిందన్నారు. ఈ చెరువుపై ఆధారపడి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నార్లు పోసుకున్న రైతులు ఇప్పుడు పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. అధికారుల ఉదాసీనత వల్ల చేపల కాంట్రాక్టర్ లాభపడగా రైతులు రోడ్డునపడే పరిస్థితి నెలకొంది అన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నాట్లు పూర్తయ్యాయని, మరికొన్ని ప్రాంతాల్లో నారు ముదిరి నాటుకు సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే చెరువులో పెద్ద తూము వద్ద మాత్రమే కొద్దిపాటి నీరు మిగిలి ఉందని, అది కూడా మరో 20 రోజుల వరకు మాత్రమే సరిపోతుందని చెప్పారు. మిగిలిన తూముల పరిధిలోని రైతులకు వారం నుంచి పది రోజులకు మించి నీరు అందే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు పూర్తిగా ఎండిపోవడంతో భూగర్భ జలాలు కూడా గణనీయంగా పడిపోయాయని తెలిపారు. సాగునీరు లేకపోవడమే కాకుండా గ్రామాల్లోని బోర్లలో తాగునీరు కూడా అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. పోరుమామిళ్లతో పాటు కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లోని చెరువులు కూడా నీరు లేక వెలవెలబోతున్నాయని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తెలుగుగంగ బ్రహ్మసాగర్ జలాశయం నుంచి నీటిని విడుదల చేయాలని చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. దీనివల్ల సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య కూడా కొంతవరకు పరిష్కారమవుతుందని అన్నారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాల పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. ఆ పనులు పూర్తయితే వరికుంట్ల, ఇటుగుళ్లపాడు, గంగనపల్లి, బాలాయపల్లి, తెల్లపాడు, తడుకు తదితర వెనుకబడిన గ్రామాలకు కూడా సాగునీరు అందుతుందని తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా ముద్రగడ అభిమానుల మధ్య కాకినాడలో 18న సంతాప సభ

- కాపు సద్భావన సంక రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి



**కాకినాడ మన జనప్రగతి జూలై 16:**–దివంగత కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం స్మారకార్థం ఈ నెల 18వ తేదీ శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు కాకినాడలోని 'శుభం కాపు కళ్యాణ మండపం'లో సంతాప సభ నిర్వహించనున్నట్లు కాపు సద్భావన సంఘం, జేఏసీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం ఉదయం కాకినాడలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాపు సద్భావన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు (వై.వి. దాసు) మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం అందరివాడని, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వర్గాల ప్రజలు ఆయనను అభిమానించేవారని పేర్కొన్నారు. అందుకే కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ సభను సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ వేదికపై ఎవరూ తమ వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాలను మాట్లాడకూడదని, కేవలం ముద్రగడకు నివాళులు అర్పించేందుకే ఈ కార్యక్రమాన్ని పరిమితం చేయాలని స్పష్టం చేశారు. కిర్లంపూడిలో జరిగిన ముద్రగడ అంతిమయాత్రకు తరలివచ్చిన జనం ఒక మహాసముద్రాన్ని తలపించిందని, ఆయన వంటి గొప్ప నేతను కోల్పోవడం రాష్ట్రానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ముద్రగడ మృతికి సంతాపంగా ఈ నెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఎవరికి ఎక్కడ వీలైతే అక్కడ, పార్టీల రహితంగా సంతాప కార్యక్రమాలను నిర్వహించాలని ఏసుదాసు ఈ సందర్భంగా ప్రజలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్నిడి శ్రీనివాస్, కొప్పి శెట్టి శ్రీను , రాజా, తదితరులు పాల్గొన్నారు

# మూడు నెలలుగా నిలిచిన బోరు మరమ్మతులు..

**వెంకటేశ్వరాపురంలో తాగునీటి కోసం ప్రజల ఇబ్బందులు**

**త్వరగా నీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్థుల విజ్ఞప్తి**

**వారం రోజుల్లో కొత్త మోటార్‌తో నీరు అందిస్తామని పంచాయతీ కార్యదర్శి హామీ**





**సిద్ధవటం మన జనప్రగతి జూలై 16:**–మండలంలోని మాధవరం–1 గ్రామ పంచాయతీ పరిధి వెంకటేశ్వరాపురం గ్రామం రోడ్డు నెం.9లో శ్రీ భద్రావతి భావనారాయణ ఆలయం సమీపంలోని తాగునీటి బోరు మూడు నెలలుగా పనిచేయకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోరుకు సంబంధించిన పైపులు, మోటార్‌ను మరమ్మతుల కోసం తొలగించినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో తాగునీటి కొరత కారణంగా విద్యార్థులు పాఠశాలలకు, పెద్దలు తమ ఉపాధి పనులకు సమయానికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. బోరు పైపులు మూడు నెలలుగా బహిరంగ ప్రదేశంలోనే ఉండటంతో అవి దెబ్బతినే ప్రమాదం ఉందని, ఎవరైనా అపహరిస్తే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. పలుమార్లు మీడియా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని, వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి చేపూరి లక్ష్మీనరసయ్యను వివరణ కోరగా, పాత మోటార్ పూర్తిగా పాడైపోవడంతో కొత్త మోటార్ మంజూరైందని, వారం రోజుల్లో బోరును పునరుద్ధరించి గ్రామానికి తాగునీటి సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు.



# చేనేత శాఖ సహాయ సంచాలకుడు పిచ్చేశ్వర్‌రావుకు ఘన వీడ్కోలు

**• డిప్యుటేషన్‌పై విజయవాడ ఆప్కోకు బదిలీ నేపథ్యంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సన్మానం**



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 16:-** కడప చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు బి. పిచ్చేశ్వర్‌రావు డిప్యుటేషన్‌పై విజయవాడ ఆప్కోకు వెళుతున్న సందర్భంగా గురువారం కడప చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీకి చెందిన నాలుగు, ఒంటిమిట్ట మండలంలోని కొత్తమాధవరం, కొండమాచుపల్లె గ్రామాలకు చెందిన మూడు చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి పిచ్చేశ్వర్‌రావును ఘనంగా సన్మానించారు. కడప జిల్లాలో 18 నెలలపాటు విధులు నిర్వహిస్తూ చేనేత సహకార సంఘాల బలోపేతం, చేనేత కార్మికుల సంక్షేమానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులోనూ ఉన్నత పదవుల్లో మరింత సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిళ్ల శ్రీహరి, తిరువీధుల ఆంజనేయులు, శ్రీరాందాసు వెంకట్, జింకా శ్రీనివాసులు, ఆలూరు వెంకటసుబ్బయ్య, మునగపాటి సుబ్బరాయుడు, చీరాల సుబ్బరాయుడు తదితర సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆస్పరిలో సీఎం చంద్రబాబు పర్యటనకు ఘన ఏర్పాట్లు

**- సభా ప్రాంగణాన్ని పరిశీలించిన గుడిసె ఆది కృష్ణమ్మ, వైకుంఠం జ్యోతి**



**ఆస్పరి మన జనప్రగతి జూలై 16:-** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో ఈ నెల 25న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న ప్రతిష్ఠాత్మక "సంజీవని" కార్యక్రమం నేపథ్యంలో ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, కర్నూలు ఆర్డీవోతో కలిసి సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, ప్రజల కూర్చునే ప్రాంతాలు, ట్రాఫిక్, భద్రత, తాగునీరు, వైద్య శిబిరాల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను బలోపేతం చేసే "సంజీవని" కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రావడం గర్వకారణమని, సభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి భారీగా ప్రజలను తరలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే వేదికగా ఈ సభ నిలుస్తుందని అన్నారు. కర్నూలు ఆర్డీవోతో పాటు అధికారులు అన్ని ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచిగా 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్-2047'

**• ఢిల్లీ FAITH కాన్‌క్లేవ్-2026లో**

**ఏపీ పర్యాటక వైభవాన్ని చాటిన మంత్రి కందుల దుర్గేష్**



**న్యూఢిల్లీ, మన జనప్రగతి, జూలై 16:-** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు స్వర్ణాంధ్ర పర్యాటక విజన్-2047' అమలు చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన FAITH టూరిజం కాన్‌క్లేవ్-2026లో పాల్గొన్న ఆయన, రాష్ట్ర పర్యాటక అవకాశాలు, పెట్టుబడి విధానాలను జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు వివరించారు. రాష్ట్రంలో 1,054 కి.మీ. సముద్ర తీరం, 283 బీచ్‌లు, తిరుమలతో పాటు వేలాది ఆలయాలు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, జాతీయ పార్కులు, వారసత్వ, బౌద్ధ, ఎకో, బీచ్, అడ్వెంచర్ పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. గత రెండేళ్లలో పర్యాటకుల సంఖ్య 28.58 కోట్ల నుంచి 36.42 కోట్లకు పెరిగిందని, విదేశీ పర్యాటకుల రాక కూడా గణనీయంగా పెరిగింద న్నారు. రూ.19,693 కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించామని, కొత్త పర్యాటక విధానాలతో భారీ పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. విశాఖపట్నం, అరకు, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిని ప్రధాన పర్యాటక హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.' 'ఆంధ్రప్రదేశ్ కేవలం చూడదగిన ప్రదేశం కాదు.. సంపూర్ణ పర్యాటక అనుభూతిని అందించే రాష్ట్రం. పెట్టుబడిదారులు రాష్ట్రానికి వచ్చి భాగస్వామ్యాలు నెలకొల్పాలి" అని మంత్రి కందుల దుర్గేష్ ఆహ్వానించారు. అవసరమైతే దీన్ని ఇంకా 8-10 లైన్ల సింగిల్ కాలమ్ వార్త గా కూడా కుదించి ఇవ్వగలను.




# టిడిపితోనే బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట

**• తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూలై 16:-** ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని టీడీపీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా అన్నారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు పెరుగుతున్న ప్రజాదరణను చూసి వైసీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడం తగదన్నారు. వైసీపీ నాయకులు అభివృద్ధి అంశాలపై మాట్లాడకుండా కుల, మతాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారని ఆరోపించారు. రెండో విడత 'తల్లికి వందనం' పథకం కింద త్వరలో రూ.10,049 కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. సుమారు 40 లక్షల మంది తల్లులు, 66.9 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారని, ప్రతి అర్హ విద్యార్థి తరపున తల్లి ఖాతాలో రూ.13 వేల చొప్పున జమ చేయడంతో పాటు పాఠశాలల మౌలిక వసతుల కోసం అదనపు నిధులను ప్రభుత్వం నేరుగా కేటాయిస్తోందన్నారు. అలాగే ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా 'నేతన్న భరోసా' పథకాన్ని ప్రారంభించి అర్హులైన ప్రతి నేతన్నకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు. ఈ పథకానికి ఇప్పటికే రూ.200 కోట్లు కేటాయించారని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన కోసం మంత్రి నారా లోకేష్ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని, నవ్యాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ మురికినాటి సుబ్బారెడ్డి, గాలివీడు మండల నాయకులు బాబురెడ్డి, పదో వార్డు టీడీపీ నాయకుడు అబ్దుల్ రౌఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం ఉచిత ఓపీ..మాధవి హాస్పిటల్‌లో ప్రత్యేక వైద్య సేవలు



**పీలేరు మన జనప్రగతి జూలై 16:-** పీలేరు పట్టణంలోని మల్లెలవారి వీధిలో ఉన్న మాధవి హాస్పిటల్‌లో ప్రతి శుక్రవారం ఉచిత ఓపీతో పాటు ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటు ఖర్చుతో అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇకపై ప్రతి శుక్రవారం ఆసుపత్రిలో ఓపీ వైద్య సంప్రదింపులు పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైన అన్ని రకాల శస్త్రచికిత్సలను కూడా ఆధునిక వైద్య సదుపాయాలతో తక్కువ ఖర్చులో నిర్వహిస్తామని పేర్కొన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అనుభవజ్ఞులైన వైద్యులు, సిబ్బందితో ఆసుపత్రిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. పీలేరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ప్రతి శుక్రవారం నిర్వహించే ఉచిత ఓపీ సేవలు, ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కూటమి ప్రభుత్వంలో జిల్లా అభివృద్ధి చెందుతుంది




**కడప అర్బన్ మన జనప్రగతి జూలై 16:-** కూటమి ప్రభుత్వంలో జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా శ్రీతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..కడప జిల్లాపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది అన్నారు. సోలార్ ప్లాంట్,స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం ,దాల్మియా సిమెంట్ రెండవ ప్లాంట్ పనులు ప్రారంభం వలన కడప యువతకు ఉద్యోగ భరోసా కల్పిస్తున్నాము అన్నారు. 2019-24 మధ్య కడప జిల్లాకు పెట్టుబడులే లేవు అని తెలిపారు. కడప బిడ్డ నని జగన్ కడప వాసులతో గుంపగుత్త గా ఓట్లు వేయించుకుని మోసం చేసాడు అని తెలిపారు. గత పాలకులు కడప ను రాజకీయంగా మాత్రమే ఉపయోగించుకున్నారు అని తెలిపారు. వైసీపీ నాయకులు గట్టిగా మాట్లాడితే ఇక్కడ భయపడరు. వైసిపి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పదవిలో ఉన్న సమయంలో జమ్మలమడుగు లో ఒక్క అభివృద్ధి జరగలేదు. రామసుబ్బారెడ్డి డ్రామాలు పక్కనపెట్టి అభివృద్ధి కి సహకరించాలి అని తెలిపారు. శివారెడ్డి మరణం తరువాత రామసుబ్బారెడ్డి పదవులు ఎంజాయ్ చేస్తున్నాడు అంతే ,ఆయనకు జమ్మలమడుగు అభివృద్ధి పట్టదు అని తెలిపారు. దాల్మియా వారితో స్థానికులకు న్యాయం జరిగేలా పకడ్బందీగా నిబంధనలు ఉన్నాయి అన్నారు. అందులో భాగంగా ముందుగానే దాల్మియా ఐదు కోట్లు ఫండ్ ఇచ్చారు అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, బొమ్మి చెట్టు చంద్రశేఖర్, నజీముద్దీన్, తిరుమలేష్, యాల్లారెడ్డి పాల్గొన్నారు.

# లక్ష్మమ్మకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని వేడుకోలు

**- నాలుగేళ్లుగా మంచానికే పరిమితమై ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు**



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 16:-** మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నల్లు లక్ష్మమ్మ అనే వృద్ధురాలు గత నాలుగేళ్లుగా పక్షవాతంతో మంచానికే పరిమితమైనప్పటికీ వికలాంగుల పెన్షన్ మంజూరు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, లక్ష్మమ్మకు నాలుగేళ్ల క్రితం పక్షవాతం రావడంతో శరీరంలోని ఒక చేయి, ఒక కాలు పనిచేయకుండా పోయాయి. వికలాంగుల పెన్షన్ కోసం సదరం ధ్రువీకరణ పత్రం నిమిత్తం దరఖాస్తు చేయగా, 2024 ఆగస్టు 12న రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి తాత్కాలిక సదరం సర్టిఫికెట్ జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. అనంతరం తిరుపతి రమాదేవి ఆసుపత్రిలో చికిత్స కోసం సుమారు రూ.7 లక్షలు ఖర్చు చేసినా ఆరోగ్యం మెరుగుపడలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మమ్మ కుమారుడు లక్ష్మీరమణ మాట్లాడుతూ, తమ తల్లి పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి: డా.శ్రీలక్ష్మి చల్లా



**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 16:-** మండల కేంద్రంలోని స్తానిక వెలుగు కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఆరో రోజు కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మీ చల్లా అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలక్ష్మీ చల్లా మాట్లాడుతూ..దేశంలో జనాభా నియంత్రణతో పాటు ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు, వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు, అదేవిధంగా బాల్య వివాహాలను అరికట్టి,బాలికలకు సరైన వయస్సు 21 సంవత్సారాలు వచ్చిన తర్వాతే వివాహం చేయాలని అంతవరకు ఉన్నత విద్య అందించి భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు,అలాగే రెండు కాన్పుల మధ్య కనీసం 2 నుంచి 3 సంవత్సరాల వ్యవధి ఉండేలా కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని సూచించారు. కాపర్-టి, మాల-ఎన్,కండోమ్స్,అంతర ఇంజెక్షన్ వంటి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపీఎం గంగన్న,సీహెచ్ఓఎన్. ఈశ్వరయ్య,ఆశా కార్యకర్తలు రంగవేణి,మధులత,వెలుగు సంఘ మహిళలు,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టి-సేవ ఆన్‌లైన్ స్కిల్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ




**హైదరాబాద్ మన జనప్రగతి జూలై 16:-** కేంద్ర ప్రభుత్వ ఆమోదిత సంస్థ టి-సేవ ఆన్ లైన్ స్కిల్ సెంటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టి-సేవ ఆన్ లైన్ స్కిల్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ అడప వెంకట్ రెడ్డి తెలిపారు. స్కిల్ కేంద్రాల ద్వారా వెయ్యికి పైగా స్కిల్ డెవలప్ మెంట్ కోర్సుల్లో ఆన్ లైన్ శిక్షణ, వివిధ ఆన్ లైన్ సేవలు వినియోగదారులకు అందించడం ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చునని ఆయన సూచించారు. బస్సు, ట్రైన్, విమాన టికెట్స్ బుకింగ్, వివిధ బ్యాంకుల ద్వారా మనీ ట్రాన్స్ఫర్లు, ఆధార్ ఆధారిత పేమెంట్ సిస్టం, మైక్రో ఏటీఎం సేవలు, క్యాష్ డిపోసిట్స్, హెల్త్, బైక్ అండ్ కార్ ఇన్స్యూరెన్స్, బిల్లుల చెల్లింపులు, కొత్త పాన్ కార్డుల ఆప్లై, కరెక్షన్స్ చేయవచ్చని ఆయన తెలిపారు. వివరాలకు సెల్: 8179955744, వెబ్సైట్: www.tsevaonline.com ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన బీజేపీ రాష్ట్ర నాయకులు

**- పోలవరం పూర్తితో రైతాంగానికి శాశ్వత ప్రయోజనం: వంగల శశిభూషణ్ రెడ్డి**



**పోలవరం, మన జనప్రగతి, జూలై 16:-** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ ఎమ్మెల్యేలు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు గురువారం పోలవరం ప్రాజెక్టును సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి దశకు చేరుకుందని అన్నారు. పోలవరం ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి అని, ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్ర రైతాంగానికి శాశ్వత ప్రయోజనం చేకూరి వారి ముఖాల్లో చిరునవ్వులు విరుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా "పోలవరం-మోదీవరం" అనే నినాదం ప్రజల్లో వినిపిస్తోందని తెలిపారు. ఈ పర్యటనలో వైఎస్సార్ కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ అవార్డ్సుకు వేంపల్లె శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థినులు ఎంపిక





**వేంపల్లె మన జనప్రగతి జూలై 16:**–ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్ అవార్డ్స్ కు వేంపల్లి శ్రీ చైతన్య హై స్కూల్ కు చెందిన విద్యార్థినిలు జూటూరు రజిత మరియు కే.షైనీ రోషిణి లు ఎంపిక అయ్యారని పాఠశాల కరెస్పాండంట్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు.ఈ అవార్డ్స్ లకు ఎంపిక అయిన విద్యార్థులకు ఒక పతకం (మెడల్), ప్రశంసాపత్రం తో పాటు రూ.20,000 నగదు బహుమతిని ప్రదానం చేయనున్నారు.ఈ కార్యక్రమం 20-07-2026 తేదీన సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడనుంది.ఈ సందర్భంగా కరెస్పాండంట్ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి, వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు . ఈ కార్యక్రమానికి మా పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థినులు ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన బోధన ఫలితంగానే ఈ అరుదైన గౌరవం లభించిందన్నారు.మేనేజింగ్ డైరెక్టర్స్ బి చేతన్ రెడ్డి,బి.చైతన్య రెడ్డి విద్యార్థినులు షైనీ రోషిణి,రజితలను అభినందించి, వారి భవిష్యత్ విద్యాభ్యాసంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయం ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు ఇద్దరు విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# డ్రగ్ ఫార్మ రంగాల్లో అవకాశాలు విస్తృతం

**- డెవలప్‌మెంట్‌పై అవగాహన సదస్సులో ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్**



**కడప మన జనప్రగతి జులై 16:**–డ్రగ్ డెవలప్‌మెంట్‌లో ఫార్మషుటికల్ రంగాల్లో పరిశోధకులకు అవకాశాలు విస్తృతం అయ్యాయని యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు.యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఆఫీస్ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ డిప్యూటీ డైరెక్టర్ ఆచార్య ఎల్. దాక్షాయణి, డైరెక్టర్ ఆచార్య పి.వాసు గోవర్ధన రెడ్డి, ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ ( పిఎం యు.ఎస్.హెచ్.ఎ.) కోఆర్డినేటర్ ఆచార్య తుమ్మల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం "డ్రగ్ డెవలప్‌మెంట్ అండ్ కెరీర్ గైడెన్స్ ఇన్ ది ఫార్మాస్యూటికల్ అండ్ బయోటెక్నాలజీ ఇండస్ట్రీ" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్,సదస్సు ను ప్రారంభించి మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తృతం అయ్యాయన్నారు. విద్యార్థులు చదువుతున్న చదువులతోపాటూ విభిన్నమైన మల్టిడిసెప్లినరీ కోర్సులు నేర్చుకోవాలన్నారు.అన్నివైపులా ఉన్న అవకాశాలను అందుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అమెరికాలోని జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థలో అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డా. మెతుకూరి మల్లికార్జున్ రీసోర్స్ పర్సన్ పాల్గొని ప్రసంగిస్తూ డ్రగ్ డెవలప్‌మెంట్ ప్రక్రియ, పరిశ్రమలో కెరీర్ అవకాశాలు, అవసరమైన నైపుణ్యాల గురించి వివరించారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య టి.శ్రీనివాస్ విశిష్ట అతిథులుగా హాజరై విద్యార్థులకు భవిష్యత్తు అవకాశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయచోటి సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్




**అన్నమయ్య జిల్లా మన జనప్రగతి జులై 16:**–రాయచోటి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి. మహేష్ డిమాండ్ చేశారు.స్థానిక సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన సిపిఐ కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మహేష్, నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాయచోటి ప్రాంత అభివృద్ధికి కీలకమైన పలు ప్రాజెక్టులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని కోరారు.రాయచోటి అభివృద్ధిలో భాగంగా ఎంతోకాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న కడపబెంగళూరు రైల్వే లైన్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని, రైతులకు మేలు చేకూర్చే విధంగా టమోటా జ్యూస్ ఆధారిత పరిశ్రమ, మామిడి జ్యూస్ ఆధారిత పరిశ్రమ, అలాగే రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా శీతల గిడ్డంగి కేంద్రాలు (కోల్డ్ స్టోరేజ్‌లు) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యా రంగ అభివృద్ధి కోసం రాయచోటిలో ఉర్దూ యూనివర్సిటీ, వ్యవసాయ విశ్వవిద్యాలయం (అగ్రికల్చర్ యూనివర్సిటీ) స్థాపనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.హంద్రీ-నీవా ప్రాజెక్టు రెండో దశ (సెకండ్ ఫేజ్)కు తగిన నిధులు కేటాయించి, దాని పరిధిలోని వెలిగల్లు రిజర్వాయర్, శ్రీనివాసపురం రిజర్వాయర్, జరికోన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాయచోటి ప్రాంతంలోని దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీటి సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రాయచోటి ప్రాంతం వెనుకబడిన ప్రాంతంగా కొనసాగకుండా పారిశ్రామిక, విద్యా, వ్యవసాయ రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నిధులు కేటాయించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.అదేవిధంగా రాయచోటి ప్రాంత సమగ్ర అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, పరిశ్రమల ఏర్పాటు, విద్యా సంస్థల స్థాపన తదితర డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 6వ తేదీ నుండి గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత పాదయాత్రలు నిర్వహించనున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు.అలాగే ప్రజా సమస్యల పరిష్కారం, రైతులు, కార్మికులు, యువత సమస్యలపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి నిర్వహించనున్న సెప్టెంబర్ 1 "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపుని చ్చారు. సిపిఐ కార్యవర్గ సభ్యులు మర్రి సుమిత్ర, వంగిమల రంగారెడ్డి, జె వెంకటేష్, పి కోటేశ్వర రావు,జగన్ బాబు,ఓబులేసు, పి ఆంజనేయులు, సురేంద్ర, షజిల్ అహమ్మద్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూలుకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ



**పత్తికొండ మన జనప్రగతి జులై 16:**–స్థానిక పత్తికొండలోని సెయింట్ జోసెఫ్ స్కూల్లో విద్యను అందించాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులకు బలవంతంగా బట్టలు, చెప్పులు తదితర వస్తువులు విక్రయిస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని, వారికి ఎంఈఓ వత్తస్సు పలకడం బాధాకరమని ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, నజీరు, ఆరోపించారు. గురువారం వారు స్థానిక పాఠశాలలో పాఠశాల చర్యలను నిరసిస్తూ ధర్నా నిర్వహించారు.ఇలాంటి అంశాలపై స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన ఎంఈఓ, సంబంధిత ప్రైవేట్ స్కూల్‌కు అనుకూలంగా మాట్లాడటం విచారకరమని వారు విమర్శించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో విద్యాశాఖ పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులపై బలవంతపు అమ్మకాలు, అధిక ఫీజులు మరియు ఇతర అక్రమ వసూళ్లపై జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యను వ్యాపారంగా మార్చే చర్యలను ప్రభుత్వం అరికట్టాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల హక్కులను పరిరక్షించేలా విద్యాశాఖ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏఐఎస్ఎఫ్ నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మనోహర్ హరికృష్ణ సంతోష్ ఏఐవైఎఫ్ నాయకులు సిద్దు రవి పెద్దయ్య అల్తాఫ్ నిషార్ ఆసిఫ్ ఇలియాస్ మహబూబ్ బాషా సోను ఫే పెద్దయ్య రఫీక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# జగన్నాథ రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి

**జగన్నాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు..**

**ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఆకాంక్ష**



**కడప మన జనప్రగతి జూలై 16:**–కడప నగరంలోని ఆకులవీధి శ్రీ శ్రీ రాజరాజేశ్వరి ఆలయం వద్ద వైభవంగా నిర్వహించిన పవిత్ర జగన్నాథ రథోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్నాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, అనంతరం రథోత్సవంలో భక్తులతో కలిసి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. జగన్నాథ స్వామివారి దివ్య కృప రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మన్సూర్ అలీ ఖాన్, సూర్యనారాయణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు. రథోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది.

# ఐఈఈఈ సీనియర్ మెంబర్‌గా డాక్టర్ గుత్తి నాగశ్వేతకు అరుదైన గౌరవం



**మదనపల్లె మన జనప్రగతి జూలై 16:**–మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ)లో అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు అలుమ్ని రిలేషన్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గుత్తి నాగశ్వేత, ప్రతిష్ఠాత్మకమైన ఐఈఈఈ సీనియర్ మెంబర్ గ్రేడ్‌ను సాధించారు. ఇంజినీరింగ్ మరియు సాంకేతిక రంగాల్లో పదేళ్లకు పైగా వృత్తిపరమైన అనుభవంతో పాటు, విశిష్టమైన సాంకేతిక సేవలు, పరిశోధనా విజయాలు, నాయకత్వ లక్షణాలు, వృత్తిపరమైన నైపుణ్యాలను గుర్తిస్తూ ఆమెకు ఈ అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది అని యూనివర్సిటీ వైస్ ఛాన్సులేర్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ప్రతిష్టాత్మక గుర్తింపు హోదా పొందిన డాక్టర్ గుత్తి నాగశ్వేత ను మిట్స్ ఫౌండర్ మరియు చాన్సలర్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ప్రో చాన్సలర్ నాదెళ్ల ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, వైస్ చాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్ మరియు ఐఈఈఈ కోఆర్డినేటర్ డాక్టర్ సి.కుమార్ అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందించారు

# కడపలో టీడీపీ నూతన జిల్లా కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన

**● పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**

**కడప, మన జనప్రగతి, జూలై 16:**–కడపలో నిర్మాణంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నూతన జిల్లా కార్యాలయ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గురువారం పరిశీలించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, పనుల పురోగతిని తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలకు ఈ నూతన కార్యాలయం ఒక దేవాలయం వంటిదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణకు, ప్రజా సమస్యలపై పోరాటాలకు ఈ కార్యాలయం కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఈ కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి అన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి జాబివుల్లా, మీడియా కోఆర్డినేటర్ జనార్దన్, నాయకులు కర్నాటి అమర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారత్ టెక్స్-2026లో ఏపీ చేనేతకు విశేష ఆదరణ

**● ఏపీ పెవిలియన్‌ను సందర్శించిన మంత్రి సవిత**



**న్యూఢిల్లీ, మన జనప్రగతి, జూలై 16:**–న్యూఢిల్లీలో జరుగుతున్న భారత్ టెక్స్-2026 ప్రదర్శనలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర హ్యాండ్లూమ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్, ఏపీహెచ్‌డీసీ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాదరావు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి తదితర అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.మంత్రి సవిత ఏపీ పెవిలియన్‌ను సందర్శించి ప్రదర్శనలో ఉన్న చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం భారత్ టెక్స్-2026 ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ నరేన్ గోయెంకాతో సమావేశమై చేనేత రంగ అభివృద్ధిపై చర్చించారు.ఏపీ పెవిలియన్‌కు జాతీయ, అంతర్జాతీయ కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించిందని మంత్రి తెలిపారు. పలువురు విదేశీ కొనుగోలుదారులు కలంకారీతో పాటు రాష్ట్రంలోని ప్రఖ్యాత చేనేత ఉత్పత్తులపై ఆసక్తి చూపి కొనుగోళ్లకు ముందుకు వచ్చారని వెల్లడించారు. రాష్ట్ర చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

**- అధికారుల సమన్వయంతో పర్యటన విజయవంతం చేయాలి: కలెక్టర్, ఎస్పీ**



**మదనపల్లి, మన జనప్రగతి, జూలై 16:**–ఈనెల 18న అన్నమయ్య జిల్లా మదనపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్ఠ భద్రతా, మౌలిక సదుపాయాల ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశించారు.గురువారం ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ భాషతో కలిసి సీఎం పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు .బీటీ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్, వేంపల్లి సమీప ప్రజావేదిక, విస్టా ప్రాసెసింగ్ ఫుడ్ కంపెనీ, జలధార కార్యక్రమం జరిగే ప్రాంతాలు, పార్టీ క్యాడర్ సమావేశ వేదికలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.హెలిప్యాడ్ నుంచి కార్యక్రమాల వేదికల వరకు భద్రతను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్‌కు అనుగుణంగా సీటింగ్, బ్యారికేడింగ్, పార్కింగ్, తాగునీరు, వైద్య, అగ్నిమాపక, విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు.ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, ఆర్డీఓ శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుల వివక్ష లేని సమాజం కోసం కదలిరండి

**- వ్యవస్థలో గూడు కట్టుకున్న కుల వివక్షతను అందరం కలిసి రూపుమాపుదాం**




**బేతంచెర్ల మన జనప్రగతి, జూలై 16:**– ఎపి. రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటి ఆధ్వర్యంలో 15/7/26 బుధవారం మండలంలోని అంబాపురం గ్రామము నందు గల దళిత పేటలో సుమారు 200 ఇల్లు కలవు. రైతు బృందం గ్రామ దళితులతో కలిసి, ఇల్లిళ్లు తిరుగుతూ, వారి సమస్యలను తెలుసు కోవడ మైనది. దళ సభ్యులు వి.సుబ్బ రాయుడు, పి.రామమోహన్,సి.మద్దిలేటీ రాత్రి దళిత పేట లో ఉన్న మారెమ్మ గుడిలో బస చేయడమైనది.

# బహిరంగ చర్చకు రావాలని కూటమి నేతలకు గడికోట శ్రీకాంత్ రెడ్డి సవాల్

**• ప్రజా సమస్యలపై ప్రశ్నలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలని డిమాండ్**




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూలై 16:–**ప్రజా సమస్యలపై ప్రతిపక్షం లేవనెత్తుతున్న ప్రశ్నలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలని వైఎస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి కూటమి ప్రభుత్వ నేతలకు సవాల్ విసిరారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వ్యక్తిగత విమర్శలకు బదులుగా ప్రజా సమస్యలు, అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, శాంతిభద్రతల పరిస్థితి వంటి అంశాలపై బహిరంగంగా చర్చించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రభుత్వ పనితీరు, శాంతిభద్రతల నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల ముందే ఆధారాలతో చర్చించేందుకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. అధికార పక్షం వ్యక్తిగత విమర్శలు మానుకుని ప్రజలకు సంబంధించిన వాస్తవాలపై సమాధానాలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వాల హయాంలో చేపట్టిన ప్రాజెక్టులపై తప్పుడు ప్రచారం చేయకుండా వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని అన్నారు.ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ప్రతిపక్షంగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలు పక్కనపెట్టి అభివృద్ధి, పాలన అంశాలపై చర్చకు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ప్రజల ముందు వాస్తవాలు ఉంచేందుకు ఎలాంటి వేదికకైనా తాము సిద్ధమని తెలిపారు.

# జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప మన జనప్రగతి జూలై 16:–** జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్2026) కార్యక్రమం నిర్దేశిత ప్రణాళిక ప్రకారం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.గురువారం విజయవాడ నుండి SIR నిర్వహణ, పురోగతిపై.. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధీమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డిఆర్వో మల్లికార్జునుడు, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. జిల్లాలోని 18,96,231 మంది ఓటర్లకు సంబంధించిన గణన పత్రాల పంపిణీని 100 శాతం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఇప్పటివరకు 16,46,067 గణన పత్రాలను డిజిటలీకరించి, 86.81 శాతం పురోగతి సాధించినట్లు వివరించారు.ఓటర్ల వివరాల




ధృవీకరణలో భాగంగా 2,50,109 మంది ఏఎస్డీ (గైర్హాజరు, మరణించిన, శాశ్వతంగా నివాసం మార్చుకున్న తదితర) ఓటర్లను పునఃపరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా 1,12,679 నో మ్యాపింగ్ కేసులు, 3,40,730 లాజికల్ వ్యత్యాసాల కేసులను గుర్తించి పరిష్కార చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఓటర్ల ఫొటోల నాణ్యత మెరుగుదల, లోపాల సవరణ, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ వంటి అంశాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లాలోని ఎన్నికల నమోదు అధికారుల (ఈఆర్వోలు)తో సమీక్షించారు.ఈ సందర్భంగా.. ఎస్ఐఆర్ కార్యక్రమంలో మిగిలిన ప్రక్రియలను వేగవంతం చేసి, ఈ నెల 22వ తేదీలోగా జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటింటి సందర్శన, గణన పత్రాల సేకరణ, డిజిటైజేషన్, ఓటరు వివరాల ధృవీకరణ, పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రతి బూత్ స్థాయి అధికారితో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, అర్హులైన ప్రతి ఓటరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ఈఆర్వోలు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఆర్వోలు మురళి, శిరీష, చంద్రమోహన్, చిన్నయ్య, వెంకటపతి, జాన్ ఇర్విన్, నీలమయ్య, ప్రతాప్ రెడ్డి తదితరులు. పాల్గొన్నారు.

# మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన రాజంపేట పట్టణ ఎస్.ఐ వెంకటేష్



**రాజంపేట మన జనప్రగతి జూలై 16:–** జిల్లా పోలీస్ యంత్రాంగం మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు గ్రామాలలో, కాలనీ లలో మహిళా భద్రతపై పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు.'శక్తి' యాప్ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని రాజంపేట పట్టణ ఎస్.ఐ వెంకటేష్ తెలిపారు. ఈ యాప్ యొక్క ప్రాముఖ్యత మరియు దానిని ఎలా ఉపయోగించాలనే దానిపై రాజంపేట పట్టణం లోని పాత బస్ స్టాండ్ వద్ద గురువారం సాయంత్రం మహిళలకు రాజంపేట పట్టణ ఎస్.ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో 'మహిళా భద్రత' పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.**శక్తి' యాప్ ఎలా ఉపయోగించాలి?** ఏదైనా అపాయం లేదా అనుకోని ఘటన జరిగి ప్రమాదంలో ఉన్నపుడు 'శక్తి' యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చున్నారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ కు కాల్ చేసిన కేవలం 10 నిమిషాల్లో మీ చెంతకు పోలీసులు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు.ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను రాజంపేట పట్టణ ఎస్.ఐ వెంకటేష్ గుర్తు చేశారు: డయల్ 100/112 (అత్యవసర సహాయం)చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ) గృహ హింస 181 మహిళ వేధింపులు 1091 సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930సైబర్ మిత్రప్రతి మహిళ తమ భద్రత కోసం ప్రభుత్వ కల్పించిన చట్టాలను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వివరించి, వారిని చైతన్యవంతులను చేశారు.

# ఘనంగా ముగిసిన శ్రీ రామ కృష్ణానందగిరి స్వామి 111వ జయంతి ఉత్సవాలు

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 16 :–** గండి క్షేత్రంలోని భూమా నంద ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ రామకృష్ణ నందగిరి స్వామీజీ 111వ జయంతి ఉత్సవాలు మూడు రోజులు పాటు నిర్వహించారు. ఇవి అత్యంత ఘనంగా గురువారం ముగిశాయి.ప్రతి మానవుడు మంచి పనులు చేయాలని సంకల్పించుకోవాలని అంతేకాక మంచి పనుల వల్ల పదిమందికి మంచి జరిగి ధర్మం రక్షింపబడుతుందని,ప్రతి మనిషి ధర్మాన్ని నిలబెట్టే కార్యక్రమాలను చేయాలని శ్రీ భూమానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ ప్రతిభానందగిరి మాతాజీ పిలుపునిచ్చారు. పులివెందుల నియోజకవర్గం గండి క్షేత్రంలోని శ్రీ భూమా నంద ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ రామకృష్ణ నందగిరి స్వామి 111వ జయంతి ఉత్సవాలలో గురువారం చివరి రోజున వారు ప్రసంగించారు .ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి స్వామీజీలు, భక్తులు తరలివచ్చారు .ఈ సందర్భంగా శ్రీ ప్రతిభానందగిరి మాతాజీ మాట్లాడుతూ శ్రీరామకృష్ణ నందగిరి స్వామీజీ నెలకొల్పిన శ్రీ భూమానంద ఆశ్రమంలో త్వరలో వైద్యశాల ,విద్యాశాల, వేద ఆశ్రమ పాఠశాల, మహాగోశాల ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందన్నారు. గురువులు మనకు చూపిన మార్గంలో నడవాలని అప్పుడే మన లోని అజ్ఞానం , అశాంతి తొలగిపోయి మనం కూడా సన్మార్గంలో పయనిస్తామని వెల్లడించారు .ప్రతి వ్యక్తి ధర్మాన్ని ఆచరించాలని ధర్మం కోసం పోరాడాలని పేర్కొన్నారు. శ్రీ రామకృష్ణ నందగిరి స్వాముల వారి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకోవాలని వెల్లడించారు. భూమా నా అంత ఆశ్రమ నూతన పీఠాధిపతి శ్రీ అభినవ శంకర గురూజీ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ప్రతి కుటుంబం నుంచి ఒకరు



ఆధ్యాత్మికతవైపు గురు ఆశ్రమాల వైపు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ధర్మానికి అంకితం చేయాలని కోరారు ధర్మో రక్షిత రక్షితః అని పేర్కొన్నారు. సద్గురువులు మానవులను ఉద్ధరించడానికి అవతరిస్తారన్నారు. వారు మనలోని మన మనసులోని అజ్ఞానాన్ని, చీకటిని, భ్రాంతిని తొలగింప చేసి మనసు, బుద్ధిని స్వాంతన పరుస్తారన్నారు. బ్రహ్మానుభూతి చెందేలా వారు మనలను తీర్చిదిద్దుతారన్నారు. మహానుభావులు సద్గురువులు చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీ స్వరూపానంద స్వామీజీని శ్రీ ప్రతిభానందగిరి మాతాజీ సత్కరించారు. అంతకు ముందు శ్రీ రామ కృష్ణానంద్గిరి జి స్వామి వారి జయంతిని పురస్కరించుకొని భజనలు, ఇతర ఉపన్యాస కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అంతేకాక అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీ భూమానంద ఆశ్రమంలో గురువారం గోమాత గాయత్రి దేవి మండలరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామీజీలు సేవకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు మునుపుశ్రీ గండి క్షేత్రం ప్రధాన అర్చకులు రాజా స్వామి , చైర్మన్ కల్లూరి వెంకటస్వామి లను శ్రీ భూమా నంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ ప్రతిభానందగిరి మాతాజీ ఘనంగా సత్కరించారు. వారి సేవలను ఈ సందర్భంగా కొని యాడారు. అలాగే ఆశ్రమంలో సేవలు చేస్తున్న పలువు రి భక్తులను కూడా సత్కరించారు. అంతకుమునుపు పాల్గొన్న వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పీఠాధిపతులు స్వామీజీలను కూడా సత్కరించారు.

# పంటల బీమా నమోదుకు చివరి అవకాశం

**• జూలై 24లోపు ప్రీమియం చెల్లించాలి**

**• సాగు చేసిన పంటకే బీమా..ఈక్రాప్‌లో నమోదు తప్పనిసరి**

**• వేముల మండల వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు**



**వేముల మన జనప్రగతి జూలై 16:–**ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలకు బీమా రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేముల మండల వ్యవసాయ అధికారి జి.పి. ఓబులేసు సూచించారు. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంలో భాగంగా వేరుశనగ,పత్తి,చీనీ,అరటి పంటలకు బీమా నమోదుకు జూలై 24 వరకు గడువు ఉందని తెలిపారు.రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటలకు మాత్రమే బీమా ప్రీమియం చెల్లించాలని వ్యవసాయ అధికారి సూచించారు. సాగు చేయని పంటలకు బీమా చేయించుకోవద్దని, వాస్తవంగా వేసిన పంట వివరాల ఆధారంగానే బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు.బీమా కోసం ప్రీమియం చెల్లించిన పంటను తప్పనిసరిగా ఈక్రాప్‌లో నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈక్రాప్ నమోదు ఆధారంగానే పంట వివరాలు పరిగణనలోకి తీసుకుంటారని,కాబట్టి రైతులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం వాతావరణ ఆధారిత పంటల బీమా నమోదుకు గడువు పొడిగించిందని ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు,వాతావరణ మార్పుల కారణంగా పంట నష్టం సంభవించిన సమయంలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే పంటల బీమా ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రుణగ్రహీతలు, రుణేతర రైతులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. సమీప రైతు సేవా కేంద్రాలలో లేదా మీ సేవలలో కానీ వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి నిర్ణీత గడువులోపు పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవాలని జి.పి.ఓబులేసు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల విశ్వాసమే నాయకుడి అసలైన బలం: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 16:–** పదవులు ఎవరి దయాదాక్షిణ్యాలతోనూ రావని, ప్రజల విశ్వాసంతోనే నాయకులు ఎదుగుతారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక దొరసానిపల్లెలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన తన రాజకీయ ఎదుగుదలపై వస్తున్న వ్యాఖ్యలకు సమాధానమిచ్చారు.వ్యక్తి నీతి, నిజాయితీని ప్రజలే నిర్ణయిస్తారని, తన గురించి తానే గొప్పగా చెప్పుకోవడం కంటే ప్రజలు ఇచ్చే గుర్తింపే నాయకుడికి నిజమైన గౌరవమని రాచమల్లు పేర్కొన్నారు. 1998లో రామేశ్వరం ప్రజలు తనను కౌన్సిలర్‌గా గెలిపించారని, తన మేనమామ దివంగత పాతకోట విజయభాస్కర్ రెడ్డిపై ప్రజల్లో ఉన్న అభిమానంతో తనకు ఆదరణ లభించిందని చెప్పారు. ఆ ప్రజాభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. వైస్ చైర్మన్ పదవి కూడా ఎవరి దయతో రాలేదని, కౌన్సిలర్ల మద్దతు సాధించి స్వయంకృషితోనే




ఆ పదవిని పొందానని స్పష్టం చేశారు. రాజకీయాల్లో వ్యక్తుల అనుగ్రహం కంటే ప్రజల విశ్వాసమే ముఖ్యమని వ్యాఖ్యానించారు. గతంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కొంతకాలం కలిసి పనిచేశానని గుర్తు చేస్తూ, ఎవరూ ఎవరికీ యజమానులు కాదని అన్నారు. సిద్ధాంతపరమైన విభేదాల కారణంగానే 2005 నుంచే తన రాజకీయ పోరాటం ప్రారంభమైందని తెలిపారు.పాత బస్టాండ్ సమీపంలోని పీఎన్ఆర్ కాంప్లెక్స్ వ్యవహారంపై కూడా రాచమల్లు స్పందించారు. ఆస్తి కొనుగోలు విషయంలో కొందరిని ఒత్తిడికి గురిచేసి వెనక్కి పంపించారని ఆరోపిస్తూ, తన వ్యాఖ్యలు తప్పని నిరూపిస్తే బహిరంగంగా క్షమాపణలు చెప్పేందుకు సిద్ధమని సవాల్ విసిరారు.తనపై గతంలో నమోదైన కేసులపై మాట్లాడుతూ, అవి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాల్లో భాగంగా ఎదుర్కొన్నవేనని తెలిపారు. పేదల కోసం చేసిన ఉద్యమాల కారణంగానే కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కావని, ప్రజల విశ్వాసమే నాయకుడి అసలైన ఆస్తి అని రాచమల్లు అన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే వారికే చరిత్రలో గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
17 - 07 - 2026

# భవిష్యత్ అవకాశాలు ఏఐడీఏలదే

**• కృత్రిమ మేధస్సు డేటా అనలిటిక్స్‌పై అతిథి ఉపన్యాసం**



**కడప మన జనప్రగతి జూలై 16:**–ఎంబీఏ విద్యార్థుల కోసం " ఏ.ఐ. అండ్ డేటా అనలిటిక్స్ ఇన్ షేపింగ్ ద ఫీచర్ ఆఫ్ వర్కఫోర్స్ మేనేజ్మెంట్ " అనే అంశంపై ప్రముఖ నిపుణులు ప్రొఫెసర్ వై.వెంకటరావు అతిథి ఉపన్యాసం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కృత్రిమ మేధస్సు (ఎఐ), డేటా అనలిటిక్స్, మానవ వనరుల నిర్వహణ (హెచ్ ఆర్) రంగాల్లో చోటుచేసుకుంటున్న తాజా మార్పులు, భవిష్యత్ అవకాశాల గురించి వివరించారు. సంస్థలు ప్రస్తుతం జనరేటివ్ ఎఐ,మెషిన్ లెర్నింగ్,కన్వర్సేషనల్ ఎఐ, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్.ఎల్.పి) వంటి సాంకేతికతలను వినియోగిస్తూ నియామకాలు,శిక్షణ ఉద్యోగుల పనితీరు మూల్యాంకనం వంటి హెచ్ఆర్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు.డేటా అనలిటిక్స్ ద్వారా సంస్థలు ప్రతిభావంతులైన అభ్యర్థులను గుర్తించడం, మెరుగైన నియామక నిర్ణయాలు తీసుకోవడం, ఉద్యోగుల నిలుపుదల రేటును పెంచడం, ఉత్పాదకతను మెరుగుపరచడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్ ఉద్యోగ రంగంలో డిగ్రీల కంటే నైపుణ్యాలకు అధిక ప్రాధాన్యం లభిస్తుందని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు.వర్క్‌ఫోర్స్ మేనేజ్‌మెంట్‌లో పరిపాలనా విధానాల నుంచి వ్యూహాత్మక, మానవ కేంద్రిత విధానాల వైపు మార్పు జరుగుతోందని, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ నుంచి ప్రిస్క్రిప్టివ్ అనలిటిక్స్ వైపు సంస్థలు అడుగులు వేస్తున్నాయని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆత్మవిశ్వాసం, నిబద్ధత, ధైర్యం వంటి మానవ విలువలు కూడా విజయానికి ఎంతో అవసరమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య టి.శ్రీనివాస్, ఎంబీఏ హెచ్ వోడీ ఆచార్య పి.సరిత, ఆచార్య వరప్రభాకర్,అధ్యాపకులు, ఎంబీఏ విద్యార్థులు పాల్గొని ఆసక్తిగా చర్చించారు.

# లింగాల కుడి కాలువకు ఆగిన సాగు,త్రాగునీరు

**• రైతుల జీవితాలతో ఆడుకుంటున్న అధికారులు..? • చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు..!**




**లింగాల మన జనప్రగతి జూలై16:**–ఓవైపు ఎలినినో ప్రభావంతో ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితి ఏర్పడి కరువు నెలకొనే అవకాశం ఎక్కువగా ఉందని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మరోవైపు మండల పరిధిలోని చిత్రావతి డ్యాంలో నీరు నిండుగా ఉన్నప్పటికీ లింగాల కుడికాలువలకు వస్తున్న నీటిని జులై ఒకటో తేదీ నుంచి అధికారులు నిలుపుదల చేశారు. దీంతో క్రమంగా కుడికాలు పైన ఉన్నటువంటి ఎత్తిపోతల పథకాల పరిధిలోని ఆయకట్టుతో పాటు కుడి కాలువ పరిధిలోని ఆయకట్టు బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కుడికాలువ అధికారుల కుంటి సాకులు: గత కొన్ని సంవత్సరాలుగా లింగాల కుడి కాలువలో నీటి ప్రవాహానికి అడ్డంకిగా జమ్ము ఉన్నప్పటికీ అధికారులు కార్యాలయంలో తిష్ట వేసి సమయాన్ని వృధా చేసుకుంటూ కాలయాపన చేస్తూ వచ్చారు తప్ప చేసిందేమీ లేదనే రైతుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం జూలై మాసంలో కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడంతో పాటు గాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉంది. ఓవైపు భూగర్భ జలాలు అడుగంటుతూ మరోవైపు పొలాల్లోని తేమశాతం త్వరగా అవిరవుతుండడముతో పంటలు నీటి ఎద్దడికి లోనవుతుండడముతో దిగుబడి కథ దేవుడెరుగు ఉన్న పంటను కాపాడుకుంటామా లేదా అని రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.కాలువల్లోని జమ్మును రైతులకు నీరు అవసరంలేని సమయమైనటువంటి నవంబరు,డిసెంబరు ,జనవరి మాసాలలో కుడికాలు అధికారులు తీసి వేయించాలి. కానీ కుడికాలువ అధికారులు రైతుల పైన ఎందుకో దయ లేకుండా కాలువకు నీటిని నిలిపివేశారు. ప్రజా ప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తున్న కుడికాలువ అధికారులు:గత 15 రోజులుగా కాలువలో వస్తున్న నీటిని ఆపి జమ్ము తీసే కార్యక్రమాన్ని కుడికాలువ అధికారులు చేపట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.పని పాట లేకుండా తమ కార్యాలయాల్లో సమయం వృధ చేస్తూ రైతుల గోడు పట్టించుకోకుండా తమ కమీషన్ల కోసము కాలువకు నీరు నిలిపివేసి పనులు చేపిస్తున్నారని రైతులు తీవ్రఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలువల్లో పూడిక లేదా జమ్ము ఏసమయంలో తీసివేయాలి అన్న విషయం అధికారులకు తెలియదా, ప్రస్తుతం నీటి సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో ఇటువంటి "పర్సెంటేజ్ కాసుల కోసం కక్కుర్తి పనులు" చేయడం దారుణమని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ స్వార్థపు ఆలోచనలతో కొందరు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను తప్పుదారి పట్టించి కాలువకు నీరు ఆపి జమ్ము తీసే విధంగా పనులు చేపిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. కాలువల్లో తీసిన జమ్ము కాలువలల్లోనే ఉంది.ఈ జమ్మును ఎత్తివేయుటకు మరికొంత సమయం పడుతుంది. ఇలా కాలయాపన చేస్తూ కుడికాలువకు నీరు విడుదల చేయకుండా ఉండాలనే ఉద్దేశంతో అధికారులు ఉన్నట్లు తెలుస్తోందని రైతులు వాపోతున్నారు. ఇలాగే కాలువకు నీరు విడవకుండా అధికారులు కాలయాపన చేస్తూ సమయం వృధా చేసినట్లయితే తమ ఆగ్రహానికి అధికారులు గురికాక తప్పదని పలువురు రైతులు ఆక్రోషం వెలిబుచ్చు తున్నారు. ఇటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు రైతుల భాధ అర్థం చేసుకుని వెంటనే కుడి కాలువకు నీరు విడుదల చేసి ఎత్తిపోతల పథకాల తో పాటు కాలువల పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు త్రాగు,సాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# హంద్రీ-నీవా రెండో దశ కాలువ యాత్రకు వైఎస్సార్సీపీ పిలుపు

**• ప్రాజెక్టు పనుల పరిశీలనే లక్ష్యం**


**• వైఎస్సార్సీపీ రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్ ఫోర్స్**




**అనంతపురం మన జనప్రగతి జూలై 16:**–హంద్రీ-నీవా రెండో దశ కాలువ యాత్రను ఈ నెల 19న నిర్వహించనున్నట్లు వైఎస్సార్సీపీ రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్ ఫోర్స్ ప్రకటించింది. రైతులు, ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.అనంతపురంలోని వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, టాస్క్ ఫోర్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ కె.వి. రమణ మాట్లాడారు.హంద్రీ-నీవా తొలి దశ వెడల్పు, రెండో దశ లైనింగ్ పనుల కోసం ఖర్చు చేసిన నిధులకు అనుగుణంగా ప్రజలకు ప్రయోజనం అందుతోందా? పనుల నాణ్యత ఎలా ఉందో పరిశీలించడమే యాత్ర ఉద్దేశమని తెలిపారు.యాత్రలో టాస్క్ ఫోర్స్ నాయకులు, సాంకేతిక నిపుణులు, పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. హంద్రీ-నీవా పరిధిలోని రైతులు, ప్రజలు పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై అధ్యయనం చేసి నివేదిక రూపొందిస్తామని తెలిపారు. రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితులను కూడా పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల స్థానిక కేడర్ కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా,

# నిబంధనల మేరకు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 16:**–ప్రభుత్వ ఉద్యోగుల స్థానిక కేడర్ కేటాయింపు ప్రక్రియను ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ 2025 ప్రకారం జారీ చేయబడిన డ్రాఫ్ట్ జీవో ప్రకారం సిబ్బంది కేటాయింపుకు సంబంధించిన ప్రిపరేటరీ వర్క్ పై కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖాధిపతులు (హెచ్ఓడీలు) తమ శాఖల క్యాడర్ స్ట్రెంత్, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు, ఖాళీ పోస్టుల వివరాలను ఇప్పటికే సమర్పించిన నేపథ్యంలో, ప్రభుత్వం జారీ చేయనున్న తదుపరి మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన సన్నాహాలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ప్రతి శాఖలో సీనియారిటీ జాబితాలను తాజాగా రూపొందించి, ఇటీవల జరిగిన ప్రత్యక్ష నియామకాలు, కారుణ్య నియామకాలు, పదోన్నతులు తదితర మార్పులను సక్రమంగా నమోదు చేసి, అవసరమైతే సవరించిన వివరాలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సీనియారిటీ జాబితా ఆధారంగా ఉద్యోగులకు స్థానిక కేడర్ ఎంపికకు అవకాశం కల్పించబడుతుందని, సాధారణ బదిలీల సమయంలో పరిగణనలోకి తీసుకునే దంపతుల ఉద్యోగ పరిస్థితి, ఆరోగ్య సమస్యలు, పిల్లల ఆరోగ్య పరిస్థితి, వితంతువుల స్థితి, పదవీ విరమణకు సమీపంలో ఉండటం, అవివాహిత ఉద్యోగులు వంటి అంశాలను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మల్టీ జోనల్ పోస్టులు, రాష్ట్ర స్థాయి పోస్టులకు సంబంధించిన కేటాయింపుల్లో ప్రత్యేక నిబంధనలు వర్తించే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలను పూర్తిగా అధ్యయనం చేసి, ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి స్థానిక కేడర్ కేటాయింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా, డిఎమ్ హెచ్ఓ విశ్వేశ్వర, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, జిల్లా లేప్రసీ అధికారి డా.భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ డా.జాఫ్రుల్లా, మెప్మా పిడి శ్రీనివాసులు, డిఎస్ఓ రాజా రఘువీర్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, టూరిజం అధికారి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల ప్రాంతంలోని ప్రతి ఎకరాకు నీరు అందేలా చూస్తాం

**వేంపల్లె పాపాగ్ని నదికి మరో 10 రోజుల్లో కృష్ణా జలాలు**

**పులివెందుల అరటి రైతులతో త్వరలో కలెక్టర్ సమావేశం: మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**



**వేంపల్లె మన జనప్రగతి జూలై 16:**–కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, పులివెందుల నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు కృష్ణా జలాల ఉపయోగం కలిగేలా చూస్తామని మాజీ ఎమ్మెల్సీ పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. వేంపల్లి మండలం నందిపల్లె చెరువులో గురువారం కృష్ణా జలాలకు ఆయన జల హారతి ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఎలినో ప్రభావం వల్ల వర్షాకాలంలోనూ కరువు పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇలాంటి కరువు పరిస్థితుల్లో పిబిసి చిట్ట చివరి ప్రాంతమైన వేంపల్లి మండలానికి కృష్ణా జలాలు తీసుకొచ్చామంటే అది కేవలం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి, ఇరిగేషన్ అధికారుల వాటర్ మేనేజ్మెంట్ అని ఆయన కితాబిచ్చారు. పులివెందుల ప్రాంతంలో రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ప్రతి ఎకరాకు నీరు అంది ఇవ్వాలనే లక్ష్యంతో ఇటీవల తాము రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు ను కలిసి నిధుల విషయమై చర్చించానన్నారు. కృష్ణా జలాలను చెరువులకు నింపాలను కున్నామని అయితే కాలువల్లో జమ్ము విపరీతంగా పెరిగిపోయిందని, దీంతో కాలువల్లో నీటి వేగం ఉండదని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో రూ. 1.20 నిధులు విడుదల చేయించారన్నారు. ఈ నిధులతో ఇరిగేషన్ అధికారులు జెసిబి యంత్రాలతో కాలువల్లో పనులు చేయించి, పేరుకు పోయిన జమ్ము వ్యర్థాలను తొలగించారన్నారు. అవసరమైన చోట్ల కాలి పోయిన మోటార్లను రిపేర్ చేయించి నంది పల్లె చెరువుకు నీళ్లు తెప్పించామన్నారు. ఈ విషయంలో ఇరిగేషన్ అధికారుల కృషి, కష్టం మరువలేనిది అన్నారు. మరో పది రోజుల్లో నంది పల్లె చెరువు నుంచి చింతలమడుగుపల్లె మీదుగా వేంపల్లి పాపాగ్ని నదికి కృష్ణా జలాలు విడుదల చేయిస్తామన్నారు. ఈ కరువు పరిస్థితుల్లో ఈ ప్రాంతంలో తాగు, సాగునీటి కష్టాలు పోతాయన్నారు. వేంపల్లి మండలం లోని రామిరెడ్డి పల్లె, అలవలపాడు, వేముల మండలం లోని గ్రామాల్లో పెద్ద ఎత్తున రైతులు పత్తి పంట సాగు చేశారని వర్షాభావ పరిస్థితుల వల్ల ఆ పంట పరిస్థితి సరిగా లేనట్లు పార్టీ నేతలు తమ దృష్టికి తెచ్చారన్నారు. అందువల్లే కృష్ణా జలాలను మొగమూరు కాలువ ద్వారా ఇతర మార్గాల ద్వారా కృష్ణా జలాలతో చెరువులు నింపే ప్రక్రియ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఒక్క ఎకరాల్లో కూడా పంట ఎండకుండా చూసే బాధ్యత తాము తీసుకున్నా మన్నారు. నందిపల్లి చెరువులో రైతుల పొలాలకు వెళ్లే దారి ఉందని దీనివల్ల చెరువు విస్తీర్ణం పెంచే ప్రక్రియకు ఇది అడ్డుగా ఉందన్నారు. ఈ విషయమై ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టి చెరువు పక్కనే ఉన్న దారిని పక్కకు మళ్ళించి చెరువు ను పెంచేం దుకు ప్రతిపాదనలు సిద్ధం చేయించాలని అధికారులను కోరుతా మన్నారు. పులివెందుల నియోజకవర్గంలో అరటి రైతులకు గ్రామా ల వారీగా పంటల బీమా అందే విషయమై చర్చించేందుకు మరో 6 రోజుల్లో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో పులివెం దులలో రైతులతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ప్రకృతి వైప రిత్యాలు సంభవించి నప్పుడు అరటి తోటలు దెబ్బతిని ఒక్కో రైతుకు ఎకరాకు కనీసం రూ 2 లక్షలు నష్టం వచ్చే అవకాశం ఉందన్నారు. అందు కోసమే ప్రత్యేకంగా ఈ అరటి రైతులకు గ్రామాల వారీగా బీమా పరిహారం ఇప్పించే విషయమై ఈ సమా వేశంలో చర్చిస్తామన్నారు. ఈ విషయమై అరటి పంట సాగు చేసే గ్రామాల్లో చాటింపు వేసి పులివెందుల సమావేశానికి రైతులను పిలిపించి కలెక్టర్ సమక్షంలో కార్యాచరణ తీసుకుంటా మన్నారు. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ చైర్మన్ జోగి రెడ్డి మండల తెదేపా పరిశీలకుడు అజ్జు గుట్టు రఘునాథరెడ్డి, మండల తెదేపా కన్వీనర్ రామముని రెడ్డి, జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు నందిపల్లి రామగంగి రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ బాలస్వామి రెడ్డి, తెదేపా నాయకుడు ఎద్దుల శేషారెడ్డి జిల్లా తెదేపా మాజీ కార్యవర్గ సభ్యుడు తిప్పారెడ్డి, మండల తెదేపా ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర వేంపల్లి తెదేపా పట్టణ శాఖ అధ్యక్షుడు నామ వేమకుమార్, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫయాజ్ భాష, మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్ నాయకుల్లా, మండల మైనార్టీ కన్వీనర్ షేక్ వలి (తెలంగాణ వలి), యూనిట్ సభ్యులు షేక్ జబీబుల్లా, డక్కా రమేష్, తెదేపా నేతలు ఎద్దుల శేషారెడ్డి, దిల్ మాంగే చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి. ఇరిగేషన్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174